నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

బీజాపూర్‌లో ఎన్‌కౌంటర్.. ముగ్గురు మావోయిస్టులు మృతి

రాయ్‌పూర్, నవంబర్ 26: ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో పోలీసులు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు చనిపోయారు. బీజాపూర్‌లోని పెమెరా అటవీ ప్రాంతంలో సీఆర్‌పీఎఫ్, డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్ జవాన్లు సంయుక్తంగా మావోయిస్టుల కోసం గాలింపు చేపట్టారు.

ఈ క్రమంలో ఇరుపక్షాలకు మధ్య ఎదురు కాల్పులు జరిగాయని, పోలీసుల కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు చనిపోయారని బీజాపూర్ ఎస్పీ ఆంజనేయ వర్ష్ణి తెలిపారు. ఘటనా స్థంలో లభించిన ఆయుధాలు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఆ ప్రాంతంలో ఇంకా ఆపరేషన్ కొనసాగుతున్నదని వెల్లడించారు.

హైదరాబాద్ ఆదివారం 27-11-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 84 పేజీలు:6 వెల: రూ.1/-

బహుజన అభ్యుదయం కోసం సంఘటితంగా పోరాడాలి

– సుప్రీం సేవ సోసైటి ఫౌండర్ బొమ్మ నరేందర్

హైదరాబాద్ నవంబర్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్);కేంద్రం, రాష్ట్రం దొందు దొందే, ప్రజలను మభ్య పెడుతున్నాయి, బహుజన సామాజిక సంఘటితం కావాలి, ఇంకెన్నాళ్ళు చూస్తు ఊరుకోదు, అగ్రవర్ణాల ఆధిపత్యం చెల్లదు, రానున్న ఎన్నికల్లో బహుజన అభ్యుదయం కోసం సంఘటితంగా పోరాడాలి దామాషా ప్రకారం ఓబీసీ లకు సీట్లు, మహిళలు వంటింటికే పరిమితం కాదు సామాజిక ఆర్థిక రాజకీయ సాంస్కృతిక ఎదగాలి, మహిళలు అమ్మాయిలనే కనాలి, అమ్మాయి అనంగానే అబార్షన్ చేయిస్తున్నారు, ఇప్పటినుంచైన కాపాడుకోవాలి, బీ పీ యల్ పార్టీ ప్రభుత్వం లో వారికి, కుటుంబానికి అండ దండ లు, సామాన్య ప్రజానికానికి రు5,000/– లు ఆర్థిక సహాయం ప్రతినెలా, అవినీతి పోయెవరకు కూకటివేళ్లతో పెకలించాలి, రూపాయి విలువ పతనం జరగదు, రాజ్యాంగ సవరణ ఉంటుంది, ఇంకా 75 యేండ్ల రాజ్యాంగమే ఉంది, మీ మీ నియోజకవర్గ సమన్వయకర్త గా చేరండి, సంక్రాంతి లోపే బీ పీ యల్ పార్టీ ఆవిర్భావం, రాజకీయ నాయకులు ఉండరు, కుల సంఘాలు, మహిళా అభ్యుదయ సంఘాలు, మేధావులు, విశ్లేషకులు , వ్యాపారస్తులు, ఆధ్యాత్మిక సామాజిక సాహిత్యవేత వుంటారు, సర్పంచ్ నుంచి పీ యం వరకు ఒకే జీవితం, ఒకే జీతం, ఆర్భాటం లేకుండా ప్రజా జీవనం, తలపై అప్పులు మోయలేక ఎందరో మరణం, వైద్య, విద్య కై ప్రభుత్వాలే ఉచితంగా చేయించుతాం, మహిళలు, వృద్ధులు, వికలాంగులకు బస్సు సౌకర్యం ఫ్రీ, ప్రకృతి సంపదను కాపాడడం ముఖ్య ఎజెండా, తో ముందుకు వెళ్తామని చెప్పారు.

నటుడు విక్రమ్ గోఖలే కన్నుమూత..

హైదరాబాద్, నవంబర్ 26: గత కొన్నిరోజులుగా పుణెలోని దీననాథ్ మంగేష్కర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలీవుడ్ నటుడు విక్రమ్ గోఖలే (77) ఇక లేరు. అనారోగ్య కారణాలతో గత కొన్ని రోజులుగా ఆయన ఆస్పత్రిలో చికిత్స పొందుతూ.. ఈరోజు ఉదయం తుదిశ్వాస విడిచారు. కొన్ని రోజుల క్రితం ఆస్పత్రిలో చేరిన ఆయన వెంటిలేటర్‌పై ఉన్నారు. పరిస్థితి విషమించడంతో ఇవాళ కన్నుమూశారు. అభిమానుల సందర్శనార్థం ఆయన భౌతికకాయాన్ని కొన్ని గంటలపాటు బాలగంధర్వ్ రంగమంచ్‌లో ఉంచనున్నారు.

అనంతరం సాయంత్రం 6 గంటలకు పుణెలోని వైకుంఠ నంశన్ భూమిలో అయనకు అంతిమ సంస్కారం నిర్వహించనున్నారు. అంతకుముందు గురువారమే ఆయన మృతిచెందినట్లు ప్రచారం జరిగింది. అజయ్‌దేవగన్, రితేశ్ దేశ్‌ముఖ్, అలీ గోని, జావెద్ జాఫెరీ ట్విటర్‌లో సంతాపం కూడా తెలిపారు. దాంతో విక్రమ్ గోఖలే కుమార్తె, ఆస్పత్రి వైద్యులు మీడియా ముందుకు వచ్చి ఆయన బతికే ఉన్నారని ప్రకటించారు. ఆ తర్వాత రెండు రోజులకు ఆయన మరణించారు. ఈయన కుటుంబం మొత్తం సినీ ఇండస్ట్రీకి సంబంధించిన వాళ్లే ఉన్నారు. ఈయన నాన్న చంద్రకాంత్ గోఖలే .. తొలి తరం రంగస్థల నటుడిగా రాణించారు.

తెలంగాణలో మరో 4 కొత్త గేట్ ఎగ్జామ్ సెంటర్లు.. 11కు పెరిగిన పరీక్షా కేంద్రాలు

హైదరాబాద్, నవంబర్ 26: తెలంగాణలో ప్రస్తుతం ఉన్న ఏడు పట్టణాల్లో గేట్ పరీక్షా కేంద్రాలున్నాయి. ఈ సంఖ్యను 11కి పెంచినట్లు విద్యా మంత్రిత్వ శాఖ శనివారం ప్రకటించింది. ఈ కేటాయింపుపై కేంద్ర మంత్రి జి కిషన్‌రెడ్డి కేంద్ర విద్యాశాఖ, నైపుణ్యాభివృద్ధి శాఖల మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కి కృతజ్ఞతలు తెలిపారు. కొత్తగా చేర్చిన పట్టణాలలో ఆదిలాబాద్, మెదక్, కొత్తగూడెం, నల్గొండ ఉన్నాయి. ఇక ప్రస్తుతమున్న నిజామాబాద్, సూర్యాపేట, ఖమ్మం, కోదాడ్, వరంగల్, కరీంనగర్.. హైదరాబాద్ ఇంతకుముందే పరీక్షా కేంద్రాలున్నాయి.

ఎఫ్‌పీఓ ద్వారా 20 వేల కోట్ల సేకరించనున్న అదానీ ఎంటర్‌ప్రైజెస్

న్యూఢిల్లీ, నవంబర్ 26:అదానీ ఎంటర్‌ప్రైజెస్ ఫాలో ఆన్ పబ్లిక్ ఆఫర్ –ఎఫ్‌పీఓ ద్వారా 20 వేల కోట్లు సమీకరించనున్నట్లు ప్రకటించింది. శుక్రవారం నాడు బోర్డు ఇందుకు ఆమోదం తెలిపిందని, పోస్టల్ బ్యాలెట్ ద్వారా షేర్ హెల్డర్ల ఆమోదం తీసుకుంటామని తెలిపింది. దీనికి ఆమోదం లభిస్తే దేశంలో ఇప్పటి వరకు ఇదే అతి పెద్ద ఎఫ్‌పీఓగా నిలవనుంది. 2020లో యెస్ బ్యాంక్ ఎఫ్‌పీఓ ద్వారా 15,000 కోట్లు సమీకరించింది. ఇదే ఇప్పటి వరకు అతి పెద్ద ఎఫ్‌పీఓగా ఉంది.

ప్రస్తుతం అదానీ ఎంటర్‌ప్రైజెస్‌లో ప్రమోటర్ల వాటా 72.63 శాతంగా ఉంది. మిగిలిన 27.37 శాతం వాటాల్లో 20 శాతం వరకు బీమా కంపెనీలు, విదేశీ మదుపర్ల వద్ద ఉన్నాయి. ఇలా వాటాలు కొంతమంది వద్దే కేంద్రీకృతమై ఉండటం వల్ల విమర్శలు వస్తున్నాయని ఇటీవల సంస్థ ఓ సందర్భంలో పేర్కొంది. ఎఫ్‌పీఓ ద్వారా రిటైల్ మదుపర్ల పెరగనుంది.

చరిత్రలో నేటినిజం



డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ నిర్మాణం పూర్తికి, యుద్ధప్రాతిపదికన చర్యలు

–పారదర్శకంగా లబ్ధిదారులకు పంపిణీ.... ప్రభుత్వం ఆదేశం

హైదరాబాద్ నవంబర్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్);రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలకు రెండు పడకల ఇళ్ల నిర్మాణం పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ప్రభుత్వం జిల్లా కలెక్టర్లను ఆదేశించింది. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదలకు రెండు పడకల ఇళ్ల నిర్మాణాలు చేపట్టి ఉచితముగా ఇచ్చేందుకు బృహత్తర కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది.రాష్ట్రంలో 2.91 లక్షల ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు రూ.18 వేల కోట్లు ప్రభుత్వం మంజూరు చేసింది. మున్సిపాలిటీలలో, గ్రామాలలో ఇప్పటికే అన్ని ఇళ్ళు పూర్తి దశకు చేరుకున్నాయి. వాటికి మౌళిక సదుపాయాలు అయిన రోడ్డు, విద్యుత్, మంచినీరు, డ్రైనేజీ వంటి సౌకర్యాలు పూర్తి చేసి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేయాల్సిన బాధ్యతను ప్రభుత్వం జిల్లా కలెక్టర్లకు అప్పగించింది. 2023 జనవరి 15 వ తేదీ లోపల ఏమైనా చిన్న చిన్న పనులు ఉంటే పూర్తి చేయించి మౌళిక వసతులు కల్పించి లబ్ధిదారులను ఎంపిక చేసి అప్పగించే విధంగా యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని దారిద్ర్య రేఖకు దిగువన ఉండి తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండి అద్దె భవనాల్లో నివసిస్తున్న వారు అర్హులని తెలిపారు. ముందుగా గ్రామ సభలు, వార్డు సభలు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించాలని, వచ్చిన దరఖాస్తులను సంబంధిత తహశీల్దార్లకు పంపించాలని క్షేత్రస్థాయిలో దరఖాస్తులను పరిశీలించి అర్హుల జాబితాను కలెక్టర్లకు పంపించాలన్నారు. అనంతరం అట్టి జాబితాను కలెక్టర్ల ద్వారా ప్రభుత్వానికి పంపిస్తే క్షుణ్ణంగా పరిశీలించి తుది జాబితా పంపించడం జరుగుతుందన్నారు. కట్టిన ఇళ్ల కంటే అర్హులైన లబ్ధిదారులు ఎక్కువ ఉంటే లక్కీ డీప్ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయాలని మిగిలిన వారి జాబితాను వెయిటింగ్ లిస్ట్ లో పెట్టాలని అధికారులు భావిస్తున్నారు. ఆయా జిల్లాలలో లక్ష్యంగా పెట్టుకున్న రెండుపడకల ఇళ్ల నిర్మాణ పనుల్లో ఇప్పటికే టెండర్ పూర్తి అయి నిర్మాణ దశలో ఉన్న వాటిని జనవరి 15లోగా పూర్తి చేసేందుకు ఒక నిర్దిష్టమైన కార్యాచరణ ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. నిర్మాణం చివరి దశలో ఉన్నవాటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి మౌళిక సదుపాయాలు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్లు వారం వారం సమీక్ష నిర్వహించి ఇళ్ల నిర్మాణం పూర్తి చేయడంతోపాటు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టాలని సూచించారు.పగలు పనికి పోయినా రాత్రి మనది అనే ఓ చిన్న గూడు ఉంటే చాలు అనుకునే నిరుపేద కుటుంబాలకు కోటి వెలుగులు పంచుతూ ...560 చదరపు అడుగుల వైశాల్యంలో విశాలమైన రెండు పడక గదులు, ఒక వంట గది, ఒక హాల్ తో పాటు రెండు బాత్ రూంలతో , డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళని ప్రభుత్వం ఉత్తమ ప్రమాణాలతో నిర్మిస్తున్నారు.ఇళ్ళు లేని నిరుపేదల మీద ఒక్క పైసా కూడా భారం మోపకుండా ఉచితంగా ఇంటిని అందించే సంకల్పంతో చేపట్టిన ఓ బృహత్తర పథకం ఈ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు. సొంత ఇళ్ళు అనేది ప్రతి ఒక్కరికీ ఓ అందమైన కల, ఎందరో నిరుపేదల సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు నేనున్నాను అంటూ నిలబడ్డ మన ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ఓ వరం... డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండు పడకల గృహ నిర్మాణ పథకం లో ఇప్పటి వరకు 2,91,057 గృహములను మంజూరీ చేయడం జరిగినది. మంజూరు చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు చాలా వరకు నిర్మాణాలు పూర్తి చేశారు. కొన్ని చోట్ల లబ్ధిదారులకు అందజేయడం కూడా పూర్తి అయ్యింది.డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ డిజైన్, లే–ఔట్లలో, సృజనాత్మకత మరియు ఇండ్ల నిర్మాణంలో మెరుగైన పనితీరు కనబర్చినందుకు మరియు పారదర్శకత పాటించుచున్నందుకు "కు జాతీయ స్థాయిలో ఇటీవల అవార్డులు కూడా ప్రభుత్వం దక్కించుకోవడం జరిగింది.ఈ పథకం అమలును అధ్యయనం చేయుటకు రాష్ట్రంను సందర్శించిన జాతీయస్థాయి, ఇతర రాష్ట్రాల అధికారులు మరియు నిపుణులు ప్రత్యేకంగా ప్రశంసిస్తున్నారు. ఇటీవల కొన్ని రాష్ట్రాల అధికారులు అధ్యయనం నిమిత్తం రాష్ట్రంలో పర్యటించి ఉన్నత ప్రమాణాలతో నూతన సాంకేతిక పరిజ్ఞానముతో నిర్మిస్తున్న ఇళ్లను పరిశీలించి, ప్రశంసిస్తూ వారి రాష్ట్రాలలో కూడా అమలు పరుచుటకు చర్యలు తీసుకొంటున్నారు.

గుజరాత్ ఎన్నికల బీజేపీ మేనిఫెస్టో విడుదల..

న్యూఢిల్లీ, నవంబర్ 26:గుజరాత్ రాష్ట్రంలో జరుగనున్న ఎన్నికల నేపథ్యంలో బీజేపీ మేనిఫెస్టో విడుదల చేసింది. ఈ మేరకు సంకల్ప పత్ర్ పేరుతో జాతీయ నేత జేపీ నడ్డా మేనిఫెస్టో విడుదల చేశారు. ఐదేళ్లలో మహిళలకు లక్ష ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని జేపీ నడ్డా వెల్లడించారు. విద్యార్థినులకు ఉచితంగా ఎలక్ట్రిక్ స్కూటీలు ఇవ్వడంతో పాటు ద్వారక ఆలయ కారిడార్ ను నిర్మిస్తామని తెలిపారు. రెండు మెడికల్ సిటీలు, రెండు ఎయిమ్స్ లు కడతామని మేనిఫెస్టో ప్రకటించారు. అదేవిధంగా యువతకు ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని తెలిపారు. పీఎం ఆరోగ్య బీమా రూ.10లక్షలకు పెంచుతామని పేర్కొన్నారు.

న్యాయం ప్రతి ఒక్కరికీ దక్కాలి : సీజేఐ చంద్రచూడ్

న్యూఢిల్లీ, నవంబర్ 26:ప్రజలకు న్యాయం అందాలని, ప్రజల వద్దకే కోర్టులు వెళ్లాలని, న్యాయం కోసం కోర్టుల చుట్టూ ప్రజలు తిరిగేలా చేయకూడదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ అన్నారు. ఇవాళ రాజ్యాంగ దినోత్సవం నేపథ్యంలో ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

న్యాయవ్యవస్థలో సాంకేతిక విప్లవం వచ్చిందని, సాంకేతిక మౌళికసదుపాయాల్ని ధ్వంసం చేయరాదు అని, ప్రతి ఒక్కరికీ న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సీజేఐ అన్నారు.

మన దేశంలో భిన్నత్వం ఎక్కువే అని, ఇలాంటి దేశంలో సవాళ్లు కూడా ఎక్కువే ఉంటాయని, న్యాయం అందరికీ అందేలా న్యాయవ్యవస్థ చూడాలని, భారతీయ న్యాయ వ్యవస్థను బలోపేతం చేసేందుకు అనేక అంశాలను ప్రవేశపెట్టారని సీజేఐ తెలిపారు.

సుప్రీంకోర్టు ఢిల్లీలోని తిలక్‌మార్గ్‌లోనే ఉన్నా.. ఈ దేశానికి అదే అత్యున్న న్యాయస్థానం అన్నారు.

వర్చువల్ విధానం వల్ల.. లాయర్లు తమ తమ స్వంత ప్రదేశాల నుంచే కేసుల్ని వాదించే అవకాశం వచ్చిందని ఆయన తెలిపారు. కేసుల లిస్టింగ్ విషయంలో టెక్నాలజీని ఆశ్రయించాలని సీజేఐ సూచించారు.

టిఫా స్కానింగ్ మిషన్లను ప్రారంభించిన హరీశ్‌రావు



హైదరాబాద్, నవంబర్ 26: సర్కారు దావాఖానల్లో గర్భిణుల సౌకర్యార్థం కొత్తగా ఏర్పాటు చేసిన టిఫా స్కానింగ్ మిషన్లను రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి 44 ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఏర్పాటు చేసిన 56 టిఫా స్కానింగ్ యంత్రాలను పేట్ల బురుజు ఆసుపత్రి నుంచి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా టిఫా స్కానింగ్ మిషన్లు ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. 100 మందిలో ఏడుశాతం శిశువుల్లో లోపాలుంటాయని, వాటిని టీఫా స్కాన్స్‌తోనే గుర్తించడం సాధ్యమన్నారు. పేట్ల బురుజు ఆసుపత్రిలోనే కేసీఆర్ కిట్ పథకాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించారని, రాష్ట్రంలో 99.2శాతం ఇన్‌స్టిట్యూషనల్ డెలివరీలు జరిగాయన్నారు.

ఇదిలా ఉండగా.. రాష్ట్రంలో మాతాశిశు సంరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తున్నది. ఇందులో భాగంగానే రూ.20 కోట్ల వ్యయంతో 44 ప్రభుత్వ హాస్పిటళ్లలో 56 అత్యాధునిక టిఫా స్కానింగ్ మిషన్లు ఏర్పాటు చేసింది. వీటితో సాయంతో నెలకు 20వేల మంది గర్భిణులకు స్కానింగ్ చేసే వెసులుబాటు వీలు కలుగనున్నది. ప్రైవేటు దవాఖానాల్లో రూ.2వేల నుంచి రూ.3వేల వరకు ఖర్చయ్యే ఈ స్కానింగ్‌ను ప్రభుత్వ దవాఖానాల్లో ఉచితంగానే చేయనున్నారు. మిషన్ల సహాయంతో తల్లిగర్భంలోని బిడ్డకు ఉన్న లోపాలను గర్భస్థ దశలోనే నులువుగా గుర్తించవచ్చని తద్వారా, అవసరమైన వైద్య సహాయం అందించేందుకు వీలు ఉంటుంది. 18 నుంచి 22 వారాల మధ్యలో టిఫా స్కానింగ్ చేయనున్నారు.

గురుకుల, ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్ పోస్టుల భర్తీ చేయాలి

–నిరుద్యోగుల సమావేశం డిమాండ్

హైదరాబాద్ నవంబర్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఎస్సి,ఎస్టి,బిసి – గురుకుల పాఠశాలలో 12 వేల టీచర్ పోస్టులు, ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న 32 వేల టీచర్ పోస్టులను భర్తీ చేయాలని, టెట్ పరీక్ష నిర్వహించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభా సభ్యులు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ రోజు హైదరాబాద్ లో జరిగిన నిరుద్యోగుల సమావేశంకు పెద్ద ఎత్తున నిరుద్యోగులు హాజరయ్యారు. సమావేశానికి తెలంగాణ నిరుద్యోగ జాక్ ఛైర్మన్ నీలం వెంకటేష్ అధ్యక్షత వహించారు. సభానుద్దేశించి ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ గత 6 సంవత్సరాలుగా ఞఇ పరిక్షా నిర్వహించడం లేదని విమర్శించారు. అలాగే 44 వేల టిచర్ పోస్టులు భర్తీ చేయకుండ ప్రభుత్వం విద్యావ్యవస్థ ను నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. ఒకవైపు ప్రభుత్వ టిచర్ పోస్టులు భర్తీ చేయకపోవడంతో విద్యార్థులు విద్యా ప్రమాణాలు దెబ్బ తింటున్నాయి.ఈ సమేవేశంలో నీలం వెంకటేష్,గుజ్జ కృష్ణ, సి. రాజేందర్, జి. అంజి,జి. అనంతయ్య, దీపికా బిళ్ళ అది మల్లేశం పటేల్, నిఖిల్, మల్లేశ్, , భాస్కర్ తదితరులు ప్రసంగించారు.

పీఎస్ఎల్‌వీ-సీ54 ప్రయోగం విజయవంతం.. 9 ఉపగ్రహాలతో నింగిలోకి రాకెట్

శ్రీహరికోట, నవంబర్ 26:పీఎస్ఎల్‌వీ–సీ54 (ఖూఒఎ–అ54) రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి ఇవాళ రాకెట్‌ను ప్రయోగించింది. ఉదయం 11.56 గంటలకు రాకెట్ నిప్పులు చిమ్ముతూ నింగిలోకి దూసుకెళ్లింది. మన దేశానికి చెందిన 1,117 కిలోల బరువుగల ఓషన్ శాట్–3 (ఈవోఎస్–06) ఉపగ్రహంతోపాటు మరో 8 ఉపగ్రహాలను రోదసిలోకి మోసుకెళ్లింది.

ఈ ప్రయోగానికి సంబంధించి శుక్రవారం ఉదయం 10.26 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. దాదాపు 25 గంటల 30 నిమిషాల కౌంట్‌డౌన్ ముగియగానే షార్‌లోని మొదటి ప్రయోగ వేదిక నుంచి పీఎస్ఎల్‌వీ–సీ54 రాకెట్ నింగిలోకి ఎగిరిపోయింది. ఓషన్ శాట్‌తోపాటు భారత్, భూటాన్ సంయుక్తంగా రూపొందించిన భూటాన్ దేశపు ఉపగ్రహం భూటాన్ శాట్‌ను కూడా నింగిలోకి పంపారు.

అదేవిధంగా బెంగళూరుకు చెందిన పిక్సెల్ సంస్థ రూపొందించిన ఆనంద్ శాట్, హైదరాబాద్‌కు చెందిన ధ్రువ సంస్థ రూపొందించిన థైబోల్ట్ శాట్–1, థైబోల్ట్ శాట్–2 ఉపగ్రహాలు, అమెరికాకు చెందిన స్పేస్ ఫ్లైట్ సంస్థ తయారుచేసిన నాలుగు అస్ట్రోకాస్ట్ ఉపగ్రహాలను పీఎస్ఎల్‌వీ–సీ54 ద్వారా అంతరిక్షంలోకి పంపించారు. రెండు గంటల వ్యవధిలో రాకెట్ ఈ 9 ఉపగ్రహాలను నిర్ణీత కక్ష్యల్లో ప్రవేశపెడుతుందని ఇస్రో సైంటిస్టులు తెలిపారు.

ప్రభుత్వ చిత్తశుద్ధితో ప్రజా సమస్యలు పరిష్కారం : మంత్రి తలసాని

హైదరాబాద్, నవంబర్ 26: తెలంగాణ ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పని చేస్తుందని పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శనివారం సనత్ నగర్ లోని సివిటాస్ అపార్ట్‌మెంట్ వాసులు ఏర్పాటు చేసిన సమావేశానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాలను సమానంగా భావించి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం పార్టీలకు అతీతంగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని అన్నారు.కాలనీలోని యువకులు ప్రతి ఒక్కరూ ఓటరు నమోదులో పేర్లు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. సనత్ నగర్ మెయిన్ రోడ్ నుంచి అపార్ట్‌మెంట్ వరకు ఉన్న మంజూరైన సీసీ రోడ్డు పనులు త్వరలో ప్రారంభం అవుతాయని చెప్పారు. కాలనీలో సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను మంత్రి ఆదేశించారు.సనత్ నగర్ ఇండస్ట్రీ ప్రాంతం నుంచి బాలానగర్ సర్కిల్ వరకు అండర్ పాస్, ఫతే నగర్ ఫ్లై ఓవర్ విస్తరణ పనుల కోసం రూ. వంద కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ కొలన్ లక్ష్మీ బాల్ రెడ్డి, జోనల్ కమిషనర్ రవి కిరణ్, డీసీ మోహన్ రెడ్డి, ఈఈ ఇందిరా, హరికల్చర్ డీడీ శ్రీనివాస్, సీఐ ముత్తు యాదవ్, అపార్టుమెంట్ ప్రతినిధులు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

చైనాలో మళ్లీ కరోనా కల్లోలం.. భారీగా పెరుగుతున్న కేసులు..

న్యూఢిల్లీ, నవంబర్ 26:కరోనా వైరస్ ప్రపంచ దేశాలను గజగజ వణికించింది. ఈ వైరస్ భారిన పడి ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారు. గత సంవత్సర కాలంగా దాదాపు అన్ని దేశాల్లో కరోనా కేసుల సంఖ్య 500 లోపే నమోదయ్యాయి. భారత్ లో 200 వరకు పడిపోయాయి. ఇప్పుడిప్పుడే కరోనా భారినుంచి ఆర్థికంగా కోలుకుంటున్న తరుణంలో మళ్లీ చైనాలో కరోనా కేసులు పెరుగుతుండడంతో ప్రపంచ దేశాలకు మళ్లీ గుబులు పట్టుకుంది. చైనాలో కరోనా కేసులు పెరిగిపోతున్నాయి. ఒక్క శుక్రవారం రోజునే 35,183 కేసులు నమోదయ్యాయి. వీటిలో 3,474 కేసులు కొవిడ్–19 లక్షణాల తో ఉన్నాయి. 31,709 మందిలో కరోనా లక్షణాలు బయటపడలేదని చైనా ఆరోగ్య శాఖ కమిషనర్ తెలి పారు. గురువారం 32.943 కేసులు నమోదయ్యాయి. శుక్రవారం వరకు చైనాలో 3,04,093 కొవిడ్ కేసులు రికార్డు అయిన్టటు అధికారులు వెల్లడించారు.

యువతను బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దుతున్న యన్‌సిసి..!

(27 నవంబర్ "నేషనల్ కెడెట్ కోర్ టయన్‌సిసిఊ దినోత్సవం" సందర్భంగా)

ప్రపంచ దేశాలు 21వ శతాబ్ద సరికొత్త సవాళ్ళను ఎదుర్కొంటున్నాయి. నిరుద్యోగమే ప్రధాన సమస్యగా నిలుస్తున్నది. యువభారతాన్ని ఉత్తేజితం చేయడానికి మన యువతను నైపుణ్య వికాస కేంద్రాలుగా తీర్చిదిద్దాలి. యువతీయువకుల్లో ఆకర్షణీయ వ్యక్తిత్వం, దేహదారుడ్యం, నైపుణ్యతలను నేటి ఆధునిక యువతలో నిర్మించాలనే సదుద్దేశ్యంతో స్వతంత్ర భారత్ తొలి గడియల్లో 1948లో జాతీయ యువ సైనిక దళాన్ని (నేషనల్ కెడెట్ కోర్, యన్‌సిసి) దేశవ్యాప్తంగా పాఠశాల, యూనివర్సిటీ విద్యాలయాల్లో నెలకొల్పడం జరిగింది. త్రివిధ దళాలకు చెందిన సైనిక బలగాలు, ఇతర భద్రతా దళాలు, పారామిలిటరీ, పోలీస్ శాఖల్లో ఉన్న కొరతను తీర్చాలని, యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందించాలని, దేశభక్తి / క్రమశిక్షణలను అలవర్చాలని, యువశక్తిని దేశాభివృద్ధికి వినియోగించాలనే పలు లక్ష్యంతో పాటు దేశం ఎదుర్కొంటున్న అత్యవసర సంక్షోభ సమయాల్లో యువతను భాగస్వామ్యం చేయాలనే సదుద్దేశంతో యన్‌సిసి లేదా యువ సైనిక దళం ఏర్పాటు చేయబడింది. దేశ రక్షణ రంగాల్లో యువత చేరి దేశసేవ చేసే అవకాశాలను పొందాలనే ప్రేరణను కలిగించడం, జాతీయతాభావాన్ని పోషించడం, క్రమశిక్షణ, దేశభక్తి, నాయకత్వ లక్షణాలు పెంపొందించే ప్రయత్నాలలో భాగంగా పండిట్ కుంజ్రూ కమిటీ సిఫార్సులతో 15 జూలై 1948న పార్లమెంట్ 31వ యన్‌సిసి చట్టం ద్వారా "జాతీయ యువ సైనిక దళం (నేషనల్ కెడెట్ కోర్, యన్‌సిసి)" ఏర్పాటు చేయబడింది. తొలుత 38,500 కెడెట్ బాలుర దళం ప్రారంభించబడిన యన్‌సిసి దళంలో నేడు దేశవ్యాప్త పాఠశాలలు/కళాశాలల్లో 14 లక్షల మంది విద్యార్థినీవిద్యార్థులకు (కెడెట్లకు) ప్రతి ఏట మిలటరీ సిబ్బంది చేత యన్‌సిసి శిక్షణ ఇవ్వబడుతున్నది. పటిష్ట మిలటరీ శిక్షణలో భాగంగా శారీరక దేహదారుడ్యం, మానసిక పరిపక్వత ఫలించేలా యన్‌సిసి శిక్షణాంశాలను రూపొందించారు.

యన్‌సిసి దినోత్సవం:

ప్రతియేటా నవంబర్ 4వ ఆదివారం రోజున, అనగా 27 నవంబర్ 20212న 74వ యన్‌సిసి వ్యవస్థాపక దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. ప్రధాని నరేంద్ర మోదీ సూచనల ప్రకారం మరో లక్ష మంది విద్యార్థినీవిద్యార్థులకు అదనంగా యన్‌సిసి శిక్షణ అవకాశాలు అందిస్తున్న వేళ, యన్‌సిసిలో తీసుకురావలసిన మార్పులు ప్రతిపాదించడానికి, ఎక్కువ మంది యువతను చేర్చుకోవడానికి, శిక్షణలో మార్పులు సూచించడానికి మహేంద్ర సింగ్ ధోనీ, ఆనంద్ మహేంద్ర, రాజవర్ధన్ రాథోడ్ లాంటి 15 మంది ప్రముఖులతో కూడిన ప్రత్యేక హైలెవల్ కమిటీ కూడా ఏర్పాటు చేయబడింది. సరిహద్దు ప్రాంతాల్లో ఆర్మీ, సముద్రతీర ప్రాంతాల్లో నేవీ, ఏయిర్ బేస్ ప్రాంతాల్లో ఏయిర్ ఫోర్స్ కెడెట్లకు శిక్షణలు ఇచ్చేందుకు లక్ష యన్‌సిసి సీట్లు ఇటీవల పెంచడం హర్షదాయకం. ఇలాంటి సుశిక్షితులైన కెడెట్ల సేవలను ఆపద/విపత్తు సమయాల్లో వినియోగించుకోనున్నారు.

యన్‌సిసి శిక్షణాంశాలు:

యన్‌సిసిలో ఆర్మీ, నేవీ, ఏయిర్ ఫోర్స్ విభాగాల్లో విద్యార్థులకు సైనిక ఆయుధాల వివరణలు, ఆయుధాల వినియోగ కళ, దేశ మిలటరీ చరిత్ర, యుద్ధనీతి, దేశ సమగ్రత, క్రీడాస్ఫూర్తి, సేవానిరతి, జాతీయ సమైక్యత, నాయకత్వ లక్షణాలు, సాయుధ కవాతులు, మత సామరస్యం, లౌకిక వాదం, పర్యావరణ పరిరక్షణ లాంటి అంశాల్లో మిలటరీ సిబ్బంది చేత ఆర్మీ, నావీ, ఏయిర్‌ఫోర్స్ కెడెట్లకు శిక్షణ ఇవ్వబడుతున్నది. అత్యంత పటిష్టమైన వ్యవస్థ కలిగిన యన్‌సిసి 'ఐక్యత మరియు క్రమశిక్షణ (యునిటీ అండ్ డిసిప్లైన్)' అనబడే నినాదంతో పని చేస్తున్న యన్‌సిసి ద్వారా యువతను బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దేలా కృషి జరుగుతున్నది. యన్‌సిసి అధ్యాపక అధికారులు, త్రివిధ దళాల శిక్షణ సిబ్బంది, రక్షక బలగాల అధికారులు, విద్యార్థి కెడెట్లు, పౌర సిబ్బంది సమన్వయంతో యన్‌సిసి శిక్షణ పటిష్టంగా జరుగుతుంది.

యన్‌సిసి విస్తరణ:

ఢిల్లీ ప్రధాన కేంద్రంగా పనిచేస్తున్న యన్‌సిసిలో దేశవ్యాప్తంగా 17 డైరెక్టరేట్లు, 96 గ్రూపులు, 684 ఆర్మీ యూనిట్లు, 69 నావల్ యూనిట్లు మరియు 61 ఏయిర్ స్క్వాడ్రన్లుగా విస్తరించి ఉన్నాయి. పాఠశాలల్లో 8-10 తరగతి బాల బాలికలకు జూనియర్ డివిజన్/వింగ్, కళాశాల విద్యార్థినీవిద్యార్థులకు సీనియర్ డివిజన్/వింగ్ విభాగాలుగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రతి యన్‌సిసి విభాగంగా విద్యాలయం నుంచి అధ్యాపకులు లేదా ఉపాధ్యాయులు అసోసియేట్ యన్‌సిసి అధికారులుగా శిక్షణలను సమన్వయ పరుస్తారు. ఆర్మీ కెడెట్లకు ఖాకీ, నావల్ కెడెట్లకు తెలుపు, ఏయిర్ ఫోర్స్ కెడెట్లకు నావీ బ్లూ యూనిఫామ్‌లు ఉంటాయి. శిక్షణలో ప్రతియేటా నియమిత పరేడ్లను విద్యాలయ ప్రాంగణాల్లో నిర్వహిస్తూ, ఏడాదికి ఒక యన్‌సిసి (7-రోజుల) శిబిరంలో పాల్గొనేలా విస్తృత ఏర్పాటు చేస్తారు.

యన్‌సిసి ప్రయోజనాలు:

యన్‌సిసి నిర్వహించే ముఖ్యశిబిరాల్లో రిపబ్లిక్ డే, లీడర్‌షిప్, నేషనల్ ఇంటిగ్రేషన్, ట్రెక్కింగ్, తలసేన, వాయుసేన, నావ్‌సేన, సంయుక్త వార్షిక శిక్షణ, ఆర్మీ అటాచ్‌మెంట్, శిలారోహణ, వార్షిక శిక్షణ లాంటి శిబిరాలను దేశవ్యాప్తంగా నిర్వహిస్తారు. యన్‌సిసి శిక్షణ అనంతరం నిర్వహించే పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన వారికి ఏ, బి మరియు సి సర్టిఫికెట్లను ప్రదానం చేస్తారు. పాఠశాలలకు చెందిన జూనియర్ డివిజన్/వింగ్ కెడెట్లకు రెండు సంవత్సరాల శిక్షణ తరువాత 'ఏ' సర్టిఫికెట్లు, రెండు సంవత్సరాల శిక్షణ పూర్తి చేసుకున్న కళాశాల సీనియర్ డివిజన్/వింగ్ కెడెట్లకు 'బి' సర్టిఫికెట్లు, 'బి' పూర్తి చేసిన కెడెట్లకు మూడవ సంవత్సరం శిక్షణ పూర్తి చేసుకున్న యువతకు 'సి' సర్టిఫికెట్లు అందిస్తారు. యన్‌సిసి శిక్షణ పూర్తి చేసిన కెడెట్లలో అలవడిన వ్యక్తిత్వ వికాసం, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, దేశభక్తి, శారీరకమానసిక పరిపక్వత, నాయకత్వలక్షణాలు లాంటి సుగుణాలు జీవితాంతం ఉపయోగపడతాయనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. యన్‌సిసి 'సి' సర్టిఫికెట్‌లో బి/ఏ గ్రేడ్ పొందిన కెడెట్ గ్రాడ్యుయేట్లకు ఆర్మీ ఆఫీసర్ ఉద్యోగ నియామక ప్రక్రియలో వ్రాతపరీక్ష మినహాయింపు ఉంటుంది. యన్‌సిసి బి/సి సర్టిఫికెట్లు కలిగిన యువతకు ఆర్మీ/నావీ/ఏయిర్ ఫోర్స్ దళాల్లో రిక్రూట్‌మెంట్ ద్వారా సైనికుల ఎంపికలో రిజర్వేషన్ ఉంటుంది. అనేక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల ఉద్యోగాల్లో యన్‌సిసి కెడెట్లకు ప్రత్యేక రిజర్వేషన్ కూడా కల్పించబడింది. హెచ్‌ఏయల్, బిహెచ్‌ఈయన్ లాంటి ప్రభుత్వరంగ సంస్థలు యన్‌సిసికి ప్రాధాన్యతను ఇస్తాయి. ఎమ్‌సెట్, నీట్, విశ్వవిద్యాలయ కోర్సుల్లో యన్‌సిసి సర్టిఫికెట్లు ఉన్న అభ్యర్థులకు ఉన్నత విద్యలో రిజర్వేషన్ కల్పిస్తారు.

తెలుగు రాష్ట్రాల్లో యన్‌సిసి:

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్లకు చెందిన యన్‌సిసి డైరెక్టరేట్ ప్రధాన కార్యాలయం హైదరాబాద్‌లో ఉన్నది. మన తెలుగు రాష్ట్రాలలో యన్‌సిసి కెడెట్ల సంఖ్య దాదాపు 1.3 లక్షలకు పైగా ఉన్నారు. తెలంగాణలో 4 ప్రాంతీయ కేంద్రాలు లేదా గ్రూపు హెడ్‌క్వార్టర్లు (హైదరాబాద్, సికింద్రాబాద్, వరంగల్, నిజామాబాద్), ఆంధ్రప్రదేశ్‌లో 5 గ్రూపు ప్రాంతీయ కేంద్రాలు (విశాఖపట్నం, కాకినాడ, తిరుపతి, గుంటూర్, రాజమండ్రి) యన్‌సిసి శిక్షణను పర్యవేక్షిస్తున్నాయి. మన తెలుగు రాష్ట్రాలలో 67 యన్‌సిసి బెటాలియన్లు శిక్షణలో నిమగ్నం అవుతున్నాయి. కేంద్ర రక్షణ మంత్రిత్వశాఖ మరియు రాష్ట్ర యువజన సర్వీసుల మంత్రిత్వశాఖలు నిధులను సమకూర్చి శిక్షణను అంతిస్తున్నారు.

అందరికీ యన్‌సిసి శిక్షణ ఇవ్వలేమా..? దేశవ్యాప్తంగా యన్‌సిసి శిక్షణ కొద్ది విద్యాసంస్థల్లో మాత్రమే అందుబాటులో ఉంది. యన్‌సిసి శిక్షణకు యువతలో ఆసక్తి అధికంగా ఉంది. యన్‌సిసిని పెద్ద ఎత్తున విస్తరించాల్సిన అవసరం ఉంది. విద్యార్థి దశలో యన్‌సిసి శిక్షణ ఇప్పటి వరకు విద్యార్థులకు స్వచ్ఛంధ పద్ధతిలోనే నడుస్తున్నది. భవిష్యత్తులో యన్‌సిసి శిక్షణ అందరికీ తప్పనిసరి చేయాలనే అభిప్రాయం కూడా మెజారిటీ తల్లితండ్రుల్లో ఉంది. కొన్ని దేశాల్లో యువత విద్యాభ్యాస అనంతరం విధిగా కొన్ని మాసాలు/ఏండ్లు రక్షణ శాఖలో సైనికుడిగా పని చేయాలనే నియమం కూడా అమలు అవుతున్నది. ప్రతి విద్యార్థి యన్‌సిసి శిక్షణ పొంది, పరిపూర్ణ వ్యక్తిత్వంగల బాధ్యతాయుత యువతగా ఎదిగి, సివిల్ డ్రస్‌లో సైనికుడి వలె సన్మార్గంలో నడవాలని, సివిల్ పోలీస్ వలె అవినీతి/అక్రమాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్క పౌరుడు దేశ సేవ చేస్తూ నవ సమాజ సమగ్రాభివృద్ధికి దోహదపడాలని ఆశిద్దాం.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

ప్రకృతిని రేప్ చేసారు..సీపీఐ నారాయణ

విశాఖపట్టణం నవంబర్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఎట్టకేలకు సీపీఐ నారాయణ విశాఖ రుషికొండను సందర్శించారు. గతంలో రుషికొండ పర్యటనకు వెళ్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆయన హైకోర్టును ఆశ్రయించారు. రుషికొండను చూసేందుకు అనుమతించాలని పోలీసులకు న్యాయస్థానం ఆదేశించింది. దీంతో ఇవాళ(శుక్రవారం) ఆయన రుషికొండను పరిశీలించారు.అనంతరం నారాయణ మీడియాతో మాట్లాడారు. కోర్టు అనుమతితో రుషికొండలో జరుగుతున్న నిర్మాణాల ప్రాంతాన్ని సందర్శించినట్లు తెలిపారు. కోర్టు ద్వారా అనుమతి కోరితే.. గతంలో తాను దేశంలో లేని సమయం చూసి అనుమతి ఇచ్చారని తెలిపారు. కోర్టు అనుమతి పొందాక కూడా మరో మూడు నెలలు ఎందుకు పట్టిందో అధికారులు చెప్పాలని డిమాండ్ చేశారు. బయట అనుకుంటున్నట్లు అక్కడ సీఎం కార్యాలయం లాంటి ఏర్పాట్లు ఏమీ కనిపించలేదని పేర్కొన్నారు. అక్కడ విలాసవంతమైన నిర్మాణం మాత్రం జరుగుతుందని చెప్పుకొచ్చారు. ప్రకృతి సిద్ధంగా వచ్చిన కొండను మాత్రం నాశనం చేసి.. కొండను చెక్కి పిలకలా వదిలేశారని చెప్పారు. అక్కడ ఏం కట్టినా సరే.. పాడు చేసిన ప్రకృతి మాత్రం తిరిగి రాదన్నారు. నేనైతే ప్రకృతిని రేప్ చేసినట్లుగానే భావిస్తానని వ్యాఖ్యానించారు. అయినా రుషికొండపైకి మీడియా ప్రజాప్రతినిధులను అనుమతిస్తే తప్పేంటి? కొంతమంది మంత్రుల మిడిమిడి జ్ఞానంతో మాట్లాడుతున్న మాటల వల్లే ఈ రాద్ధాంతం అని చెప్పుకొచ్చారు. సుమారుగా 50 ఎకరాల్లో నిర్మాణం చేస్తున్నారని వివరించారు. ఇప్పటికే కొన్ని పూర్తి చేశారని.. మరి కొన్ని నిర్మాణాలు జరుగుతున్నాయని వెల్లడించారు. అందులో రూమ్స్.. విల్లాస్.. సమావేశ మందిర నిర్మాణాలు జరుగుతున్నాయని తెలిపారు. అయితే సిబ్బంది ఉండేందుకు మాత్రం ఎలాంటి ఏర్పాట్లు జరగడంలేదని వివరించారు. కోర్టు నుంచి తాత్కాలికంగా నిర్మాణాలకు అనుమతి తెచ్చామని అధికారులు చెప్పినట్లుగా నారాయణ మీడియాకు తెలియజేశారు.

కేంద్ర ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖలో రాజ్యాంగ దినోత్సవం నిర్వహణ

న్యూఢిల్లీ, నవంబర్ 26:రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కేంద్ర ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ రోజంతా వరకు వేడుకలు ఏర్పాటు చేసింది.

హిందీ, ఆంగ్లంలో రాజ్యాంగ పీఠిక పఠనంతో వేడుక ప్రారంభమైంది.

ఈ సంవత్సరం రాజ్యాంగ దినోత్సవంలో, "భారతదేశం – ప్రజాస్వామ్యానికి జనని పేరిట నినాదాల రాత పోటీని నిర్వహించారు.

ఈ పోటీ తర్వాత, భారత రాజ్యాంగం గురించి మంత్రిత్వ శాఖ అధికారులు పరస్పర చర్చలు జరిపారు.

భారతదేశం, భారత రాజ్యాంగం అంశాల మీద మంత్రిత్వ శాఖ ఒక క్విజ్ కూడా నిర్వహించింది. ఈ వేడుకల్లో అధికారులు, సిబ్బంది అందరూ చురుగ్గా పాల్గొన్నారు.

ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రాంగణంలో పోస్టర్లను ప్రదర్శించారు.

వెంకటేశ్వర్లు మృతికి మంత్రి పువ్వాడ సంతాపం

ఖమ్మం, నవంబర్ 26: (నేటినిజం ప్రతినిధి): కేశవాపురం సర్పంచ్ తాళ్లూరి వెంకటేశ్వర్లు మృతి పట్ల రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సంతాపం వ్యక్తం చేశారు. శనివారం వారి నివాసంకు వెళ్లి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. వారి కుమారుడు తాళ్లూరి సృజన్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. నివాళులు అర్పించిన వారిలో మేయర్ పునుకొల్లు నీరజ, డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, నాయకులు పగడాల నాగరాజు, శీలంశెట్టి వీరభద్రం, తదితరులు ఉన్నారు.

బీజేపీలో చేరిన మాజీమంత్రి మర్రి శశిధర్‌రెడ్డి

–తెలంగాణలో కాంగ్రెస్ పనైపోయిందని ఎద్దేవా
–టీఆర్ఎస్ ను ఎదుర్కోవడం కాంగ్రెస్ వల్ల కాదు
–తెలంగాణలో అభివృద్ధి నిలిచిపోయింది

హైదరాబాద్, నవంబర్ 26: మాజీమంత్రి మర్రి శశిధర్‌రెడ్డి బీజేపీలో చేరారు. కేంద్రమంత్రులు శర్బానంద సోనోవాల్, కిషన్‌రెడ్డి సమక్షంలో ఆయన బీజేపీ కండువా

కప్పుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణలో కాంగ్రెస్ పనైపోయిందని ఎద్దేవా చేశారు. టీఆర్ఎస్ ను ఎదుర్కోవడం కాంగ్రెస్ వల్ల కాదని తేల్చిచెప్పారు. ఎనిమిదేళ్లుగా తెలంగాణలో అభివృద్ధి నిలిచిపోయిందని, తెలంగాణలో కుటుంబపాలన కొనసాగుతోందని విమర్శించారు. తెలంగాణ కంటే కుటుంబ ప్రయోజనాలకే సీఎం కేసీఆర్ ప్రాధాన్యమని శశిధర్?రెడ్డి దుయ్యబట్టారు.

ఇటీవల కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ను కలిసిన శశిధర్‌రెడ్డి బీజేపీలో చేరడానికి సంసిద్ధత వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో శశిధర్‌రెడ్డిని కాంగ్రెస్ బహిష్కరించింది. ఆ తరువాత రెండు రోజులకే ఆయన ఆ పార్టీకి రాజీనామా చేస్తూ సోనియా గాంధీకి లేఖ రాశారు. కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన శశిధర్‌రెడ్డి... కాంగ్రెస్ నేతలపై పలు ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్కం ఠాగూర్‌పై చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ నాయకుడు, మాజీ విప్ ఈరవత్రి అనిల్ డిమాండ్ చేశారు. లేదంటే పరువునష్టం కేసును ఎదుర్కోవాల్సి వస్తుందని గురువారం శశిధర్ రెడ్డికి ఆయన లీగల్ నోటీస్ కూడా పంపారు.

తెలంగాణకు కమ్మేస్తున్న ముందస్తు మేఘాలు!

హైదరాబాద్ నవంబర్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ముందస్తు ఎన్నికల ఆలోచన లేదని.. షెడ్యూల్ ప్రకారమే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయని నొక్కి వక్కాణిస్తున్న కేసీఆర్ మాటలకు భిన్నంగా తెర వెనుక కసరత్తు జరుగుతుందా? అంటే అవునన్న మాట వినిపిస్తోంది. ఎన్నికలకు ముందు నాటికి.. ఇప్పుడున్న వాతావరణానికి భిన్నమైన వాతావరణం ఉండేలా జాగ్రత్తలు తీసుకునేలా కార్యాచరణను సీఎం కేసీఆర్ చేస్తున్నట్లుగా చెబుతున్నారు. ప్రభుత్వ ఫ్లాగ్ షిప్ ప్రోగ్రాం అయిన డబుల్ బెడ్రూం ఇళ్లు ఇప్పటికే నిర్మాణం పూర్తి అయి నెలలు గడుస్తున్నా.. వాటిని కేటాయించకుండా అట్టే ఉంచేయటం తెలిసిందే.ఇప్పుడువాటిని ఇవ్వటంతో పాటు.. పూర్తి చేయాల్సిన వాటిని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్న పట్టుదలతో ప్రభుత్వం ఉన్నట్లుగా చెబుతున్నారు. అంతేకాదు.. దళితబంధు పథకాన్ని కూడా అమలు చేయటం.. వేలాది పోస్టులకు నోటిఫికేషన్లుజారీ చేసి పోస్టుల భర్తీ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్లుగా చెబుతున్నారు. త్వరలో నిర్వహించే అసెంబ్లీ సమావేశాల్లో కేంద్రం వైఖరిని తూర్పార పట్టటంతో పాటు..

మోడీ సర్కారు కారణంగా తెలంగాణ ప్రభుత్వం నష్టపోతున్న అంశాలపై పెద్ద ఎత్తున విరుచుకుపడనున్నట్లు చెబుతున్నారు.మరోవైపు.. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న జిల్లాల పర్యటనను పూర్తి చేయాలని.. అవసరానికి తగ్గట్లు బహిరంగ సభల్ని నిర్వహించటం ద్వారా ప్రజల్లో ప్రభుత్వంపై సానుకూలత పెరిగేలాచేయాలన్న యోచనలో ఉన్నట్లు చెబుతున్నారు.సంక్షేమ పథకాలకు సంబంధించి మార్చిని తుది గడువుగా పెట్టుకోవటంతో పాటు.. సెక్రటేరియట్.. భారీ అంబేడ్కర్ విగ్రహం.. అమరవీరుల స్తూపం ఇలాంటి వాటిని వేగంగా పూర్తి చేయటం ద్వారా.. ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకతను తగ్గించుకునే వీలుందన్న మాట వినిపిస్తోంది.

తాము అనుకున్నవి అనుకున్నట్లుగా జరిగితే.. మార్చి చివర్లో ప్రభుత్వాన్ని రద్దు చేయటం ద్వారా.. షెడ్యూల్ కు కాస్తంత ముందు ఎన్నికలు జరిగేలా చేస్తే బాగుంటుందన్న ఆలోచనలో ఉన్నట్లు చెబుతున్నారు. ఇంత త్వరగా ఎందుకు అంటే.. కర్ణాటకలో జరిగే అసెంబ్లీ ఎన్నికలతో పాటు తెలంగాణలో ఎన్నికలు జరిగితే బాగుంటుందని.. అలా కాకుండా కర్ణాటక ఎన్నికల తర్వాత ఎన్నికలకు వెళితే.. కొత్త ఇబ్బందులు ఎదురుకావచ్చన్న ఆలోచనలో గులాబీ అధినేత ఉన్నట్లు చెబుతున్నారు.

చెప్పేది చేయకపోవటం.. చేసేది చెప్పకపోవటం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కు అలవాటే. కాస్తంత గుర్తుకు తెచ్చుకుంటే.. ఈ మధ్యనే గులాబీ ఎమ్మెల్యేల ఎర ఎపిసోడ్ లో ప్రెస్ మీట్ పెట్టిన ఆయన.. 'ఇక రోజు కలుస్తాం కదా' అంటూ మీడియా వారికి చెప్పేసి.. లోపలకు వెళ్లిపోయారు. కట్ చేస్తే.. అప్పటి నుంచి ఇప్పటివరకు ప్రెస్ మీట్ పెట్టింది లేదు.. మీడియా ప్రతినిధులు అడగాల్సినవేమీ అడిగే పరిస్థితి లేదు. అలా తాను చెప్పిందేదీ చేయకుండే విషయంలో సీఎం కేసీఆర్ తీరు కాస్త భిన్నమని చెప్పాలి. ఇప్పుడున్న పరిస్థితుల్లో అయితే.. తెలంగాణ దిశగా ముందస్తు మేఘాలు దట్టంగా కమ్ముకొస్తున్నాయన్న మాట వినిపిస్తోంది. మరేం జరుగుతుందన్నది కాలమే నిర్ణయించాలి.

రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోంది-బిజెపి ఎమ్మెల్యే రఘునందన్ రావు

నాగర్ కర్నూల్ నవంబర్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్); రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని బీజెపి ఎమ్మెల్యే రఘునందన్ రావు ఆరోపించారు .కుటుంబ పాలనతో ప్రజలు విసిగిత్తిపోయారని ఆరోపించారు. బిజెపి ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజాగోష- బిజెపి భరోసా అనే కార్యక్రమం నాగర్ కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం ఖానాపూర్ లో ప్రారంభమై అన్ని గ్రామాలలో మోటార్ సైకిల్ యాత్ర ప్రారంభించారు. యాత్ర ఖానాపూర్ నుండి పాలెం వెంకటాపూర్ లింగసానిపల్లి గుడ్ల నర్వ మీదుగా సాగింది ఈ సందర్భంగా ఖానాపూర్ లో ఎమ్మెల్యే రఘునందన్ మీడియాతో మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలని తప్పుడు హామీలతో మోసం చేసిందని విమర్శించారు. నాగర్ కర్నూలు ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి దందాలు చేసుకుని నాయకుడు కాబట్టి నాగర్ కర్నూల్ లో కూడా భూమి అమ్మితే ఎంత,ఇసుక,మట్టి అమ్మితే ఎంత అనే ధోరణిలోనే వ్యవహరిస్తుంటారని ఆరోపించారు.ఎలక్షన్ టైంలో చెప్పినటు వంటి నిరుద్యోగ భృతి, ఇంటికి ఒక ఉద్యోగం, మూడెకరాల భూమి ఇలాంటి హామీలు చెప్పి తెలంగాణ ప్రజలని మోసం చేశారని విమర్శించారు. తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వం వల్ల మోసపోయిన ప్రజల కోసమే ప్రజాగోసా బీజేపీ భరోసా అనే కార్యక్రమాన్ని చేపట్టామని చెప్పారు.ఎప్పుడు ఎలక్షన్స్ వచ్చిన 119 స్థానాల్లో సొంతంగా నిలబడి గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేస్తామనే విశ్వాసంతో ఉన్నామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

అటవీ అధికారులు, సిబ్బందికి భరోసా కల్పించాలి రాష్ట్ర డీజీపీ మహేందర్ రెడ్డి

హైదరాబాద్ నవంబర్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: అటవీ అధికారులు, సిబ్బందికి మద్దతుగా నిలవాలని, భరోసా కల్పించాలని పోలీసులను డీజీపీ మహేందర్ రెడ్డి అదేశించారు. కొత్తగూడెం లాంటి సంఘటలను పునరావృతం కాకుండా చూడాలని సూచించారు. అటవీశాఖ, క్షేత్ర స్థాయి సిబ్బంది సమస్యలపై అటవీ సంరక్షణ ప్రధాన అధికారి డోబ్రియల్‌తో కలిసి డీజీపీ మహేందర్ రెడ్డి పోలీస్ ఉన్నతాధికారులు, ఎస్పీలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా తమ పరిధిలోని చీఫ్ కన్జర్వేటర్లు, జిల్లా అటవీ అధికారులతో స్వయంగా సమావేశం కావాలని పోలీస్ కమిషనర్లు, జిల్లాల ఎస్పీలకు సూచించారు. వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలన్నారు.డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు కూడా తమ పరిధిలోని అటవీ అధికారులతో సమావేశం కావాలని ఆదేశించారు. విధుల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల రక్షణ, భద్రతకు ప్రాధాన్యతనివ్వాలని అధికారులకు సూచించారు.

పిచింగ్ యానిమేషన్ ఐపి అన్న అంశంపై సూచనలు చేసిన ప్రఖ్యాత యానిమేటర్ డాక్టర్ క్రిస్టియన్ జెజ్‌డిక్

న్యూఢిల్లీ, నవంబర్ 26:యానిమేషన్ సిరీస్‌కి స్క్రీన్‌ప్లే రచన చాలా కీలకమైంది. పుస్తకాలలో రాసిన భాష స్క్రీన్ ప్లే భాషకన్నా భిన్నమైంది. ఒకవేళ ఏదైనా కామిక్ పుస్తకాన్ని లేదా మరేదైనా కథను అనుసరించేటప్పుడు దాని లిప్యంతరీకరణ (బితీజీనిబశ్రీతిబివతీజీబివ) చేసేందుకు నిర్దిష్ట సిబ్బంది అవసరం ఉంటుందని, బిక్యూ ఎంటర్టైన్‌మెంట్ సిఇఒ డాక్టర్ క్రిస్టియన్ జెజ్‌డిక్ పేర్కొన్నారు. 53వ అంతర్జాతీయ చలనచిత్రోత్సవం (ఇఫ్ఫి) సందర్భంగా హౌ టు పిచ్ యువర్ యానిమేషన్ ఐపి అన్న అంశంపై శుక్రవారం ఆయన మాస్టర్ క్లాస్‌ను ఉద్దేశించి ప్రసంగించారు.

ఒక యానిమేషన్ తయారు చేయడానికి ఖర్చు చాలా అధికంగా ఉంటుందని డాక్టర్ జెజ్‌డిక్ చెప్పారు. కేవలం 26 నిమిషాల యానిమేషన్‌ను రూపొందించడానికి 7-10 మిలియన్ డాలర్లు ఖర్చవుతుంది. అయితే, అందుకు నిర్మాతలను, దర్శకులను, చిత్రకారులను, స్క్రీన్‌ప్లేవారిని కనుగొని, ఎంచుకోవడం కష్టమన్నారు. కాగా, మూల భావన అత్యంత ముఖ్యమైందన్నారు.

తొంభైల నుంచి వీడియో గేమ్స్, వివిఫ్ఎక్స్, యానిమేషన్ పరిశ్రమల పరిణామాన్ని పట్టి చూపుతూ, అది విశేషంగా వృద్ధి చెందడమే కాక యూరోప్, యుఎస్‌లలో మాత్రమే కాకుండా భారత్‌లో కూడా సంప్రదాయ పరిశ్రమ స్థానాన్ని ఆక్రమిస్తోందన్నారు. నేను పలు కంపెనీలతో కలిసి 90లలో భారత్‌కు వచ్చేవాడిని. ప్రస్తుతం మేం భారత్‌లోని పూణె, బెంగళూరు, కోల్‌కత, ఢిల్లీ తదితర ప్రాంతాలలో ఉన్న అనేక కంపెనీలతో కలిసి చురుకుగా పని చేస్తున్నాం అని ఆయన చెప్పారు.

యానిమేషన్ సిరీస్ ఐడియాలను సంభావ్య పెట్టుబడిదారులు, నిర్మాతలు, ప్రసారకర్తలు, ఇతర భాగస్వాముల ఎదుట ఉంచేందుకు ఈ రంగంలోకి కొత్తగా వచ్చిన వారికి డాక్టర్ క్రిస్టియన్ జెజ్‌డిక్ కొన్ని సూచనలు చేశారు. యానిమేషన్ టివి సిరీస్‌ను రూపొందించేందుకు ఉత్తమ పద్ధతి మూల భావనను కలిగి ఉండటంమీ యానిమేషన్ ఐపిలను ఎవరి ముందు ఉంచనున్నారు – ఫెస్టివలా లేక నిర్దిష్ట మార్కెట్లా. యూరోప్‌లో వెయ్యిమందికి పైగా నిర్మాతలు, ప్రసారకులు ఉన్న కార్టూన్ ఫోరంలో తమ ప్రాజెక్టులను ఉంచేందుకు వెడతారు. కనుక, ముందుగా ఎవరైనా ప్రసారకులను లేదా యూట్యూబ్‌నైనా కలవడం

ఇఫ్ఫి 53లో అకాడమీ పురస్కారం పోటీ చిత్రం 'బర్త్‌డే బాయ్' ప్రదర్శన

న్యూఢిల్లీ, నవంబర్ 26:కొవ్వొత్తులు, కేక్, కాంతులు, స్నేహితులు... పుట్టిన రోజున ఇవి కాక ఏం ఉంటాయి?, జిమ్మీ తన స్నేహితులతో కలిసి బీచ్ హౌస్‌లో తన 45వ పుట్టినరోజును జరుపుకున్నాడు. కేక్ కట్ చేసిన తర్వాత ఆత్మహత్యకు ప్లాన్ చేస్తున్నానని అతను చెప్పడంతో ఉత్సాహ వాతావరణం అంతా తలకిందులవుతుంది.

ఆర్టురో మొంటెనెగ్రో దర్శకత్వం వహించిన పనామా దేశ థ్రిల్లర్ చిత్రం ది బర్త్‌డే బాయ్ (కంప్లీనెరో) (2022). గోవాలో జరుగుతున్న 53వ 'ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా' సందర్భంగా నిర్వహించిన 'టేబుల్ టాక్స్'లో తన సినిమా గురించి ఆర్టురో మాంటెనెగ్రో మాట్లాడారు. ప్రపంచంలో ఆత్మహత్యల శాతం గురించి ప్రస్తావించారు. "స్నేహం గురించి చెప్పే సినిమా బర్త్‌డే బాయ్. వర్తమానం మాత్రమే మనకు ఉంది, భవిష్యత్తు గురించి చింతించవద్దు "అని ఆర్టురో ప్రేక్షకులకు చెప్పారు.

కథ రచయిత, నిర్మాత ఆండ్రీ జె బారియంటోస్ కూడా టేబుల్ టాక్స్‌లో పాల్గొన్నారు. "ఈ కథ గురించిన ఆలోచన మహమ్మారి కాలంలో వచ్చింది. మరణం గురించి ఇందులో ఎక్కువగా చెప్పాం" అని వెల్లడించారు. ఈ చిత్ర కథానాయకుడికి అమియోట్రోఫిక్ లాటరల్ స్క్లెరోసిస్ (ఏఎల్ఎస్) వ్యాధి ఉంటుంది. "ఏఎల్ఎస్ గురించి గతంలో చెప్పని విషయాలను ఈ చిత్రంలో చూపించాం" అని దర్శకుడు తెలిపారు. ఈ వ్యాధి గురించి మాట్లాడుతూ, "తన భావాలను బయటకు వెల్లడించలేకపోవడం ఉక్కిరిబిక్కిరి చేస్తుంది, నిరుత్సాహపరుస్తుంది" అన్నారు.

ఈ సినిమా ఈ ఏడాది అకాడమీ పురస్కారం పోటీదారుగా నిలిచింది. "దేశానికి ప్రాతినిధ్యం వహించడం చాలా అందమైన విషయం. జాతీయ జెండాను మోస్తున్నట్లు అనిపిస్తుంది" అని ఆర్టురో మోంటెనెగ్రో వ్యాఖ్యానించారు. "బర్త్‌డే బాయ్ ఒక జీవిత వేడుక. ఇది వ్యక్తిగత భావాలకు సంబంధించింది. పుట్టుక, మరణం వంటి వాటి గురించి మాట్లాడుతుంది. ఇది జీవితచక్రాన్ని వివరిస్తుంది" అని దర్శకుడు తెలిపారు.

స్వాతంత్ర అనంతరం భారతావనిని ఏకతాటిపైకి నడిపించడంలో రాజ్యాంగం కీలక భూమిక అయ్యింది

సంగారెడ్డి, నవంబర్ 26, (నేతినిజం ప్రతినిధి): దాదాపు 200 ఏళ్లు బ్రిటిషర్ల పాలనలో దోపిడీకి గురై అస్తవ్యస్తమైన భారతావనిని స్వాతంత్ర అనంతరం ఏకతాటిపైకి నడిపించడంలో రాజ్యాంగం కీలక భూమిక పోషించింది. 1947లో స్వాతంత్రం లభించిన రెండేళ్ల తర్వాత రాజ్యాంగాన్ని 1949 నవంబరు 26 ఆమోదించి, స్వీకరించారు. అనంతరం 1950 జనవరి 26 నుంచి భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చింది. అందుకే రాజ్యాంగం పుట్టిన నవంబర్ 26ని గుర్తు పెట్టుకోవాలనే ఆలోచన 1979లో అప్పటి సుప్రీంకోర్టు న్యాయవాదుల సంఘ అధ్యక్షులు ఎల్.ఎమ్. సింఘ్వీకి వచ్చింది. దీంతో నవంబరు 26న న్యాయ దినోత్సవంగా జరుపుకోవాల ని తీర్మానించింది. కానీ, భారత ప్రభుత్వం 2015లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 125వ జయంతి సందర్భంగా నవంబర్ 26ని రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించింది. ఈ ఏడాది నవంబరు 19న ఒక అధికార ప్రకటన విడుదల చేసింది. అప్పటి నుంచి నవంబర్ 26న జాతీయ న్యాయ దినోత్సవంగా కాకుండా రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుంటున్నాం. సంవిధాన్ దివస్, జాతీయ చట్ట దినోత్సవం పేర్లతోనూ వేడుకలను నిర్వహిస్తున్నాం. రాజ్యాంగ దినోత్సవం రోజున పాఠశాలలు, విద్యా సంస్థల్లో అంబేద్కర్ జీవితంలోని ముఖ్య ఘట్టాలను తెలిసేలా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. పేద బడుగు వర్గాల కోసం అంబేద్కర్ ఎంతగానో శ్రమించారు. తన జీవితాన్నే ధారపోశారు. మహనీయుని జీవిత చరిత్ర ప్రతి ఒక్కరిలోనూ ఎంతో ప్రేరణ కలిగిస్తుంది. చిన్నప్పటి నుంచి అంబేద్కర్ ఎన్ని కష్టాలు పడ్డారో, కష్టపడి ఎలా చదువుకున్నారో... ఈ రోజుల్లో చాలా మందికి తెలియదు. అందువల్ల వాటిని విద్యార్థులు, ప్రజలకు తెలిసేలా అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తాయి. రాజ్యాంగాన్ని మనం ఆమోదించుకుని ఈ ఏడాది నవంబరు 26కు 73 ఏళ్లు పూర్తవుతోంది. వేల సంవత్సరాల నాగరికత కలిగిన భారతావనికి ఈ ఏడు దశాబ్దాలు పెద్ద విషయం కాదు కానీ, పరాయి పాలన నుంచి విముక్తి పొంది, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యంగా, ఒక లిఖిత రాజ్యాంగం కలిగి ఉన్న దేశంగా మనకు ఎంతో గర్వకారణం. ఆంగ్లేయులు దేశం విడిచి వెళ్లిపోయేందుకు సిద్ధమయ్యారని తెలిసిన తరువాత రాజ్యాంగ రచనకి సన్నాహాలు జరిగాయి. ఇందు కోసం రాజ్యాంగ సభను ఏర్పాటుచేశారు. ఇందులో 15 మంది మహిళలతోపాటు 299 మందిని సభ్యులుగా నియమించారు. బీఎన్ రావు రాజ్యాంగ సలహాదారుగా నియమితులయ్యారు. ఈ సభ తొలి సమావేశం 1946 డిసెంబర్ 9న జరిగింది. రాజ్యాంగ రచనకు 2 సంవత్సరాల 11 నెలల 18 రోజుల సమయం పట్టింది. మొత్తం 299 సభ్యులుండగా తుది ప్రతిమీద మాత్రం 284 మంది సంతకం చేశారు. భారత మొదటి రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్ నేతృత్వంలోని రాజ్యాంగ సభ.. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సారధిగా కమిటీ ఏర్పాటైంది. రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ భిన్నత్వ సమ్మిళితమైన దేశానికి రాజ్యాంగాన్ని రూపొందించడంలో ఎంతగానో శ్రమించారు. కమిటీలోని ఆరుగురు సభ్యులు మేథోమథనం నిర్వహించి కోటి రూపాయల ఖర్చుతో ప్రపంచంలోనే పెద్దదైన రాజ్యాంగానికి రూపకల్పన చేశారు. 1947 నవంబర్ 26న అప్పటి అసెంబ్లీ దీనిని ఆమోదించింది. ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం రూపుదిద్దుకుని 1949 నవంబరు 26న రాజ్యాంగ పరిషత్ ఆమోదం లభించింది. అయితే, జనవరి 26, 1950 నుంచి అమలులోకి వచ్చింది. జాతీయోద్యమ కాలంలో 'పూర్ణ స్వరాజ్య'దినంగా 1930 జనవరి 26న ప్రకటించడమే ఇందుకు కారణం. 1929లో లాహోర్‌లో జవహర్‌లాల్ నెహ్రూ అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. స్వాతంత్ర్యం నాటికి మొత్తం 562 స్వదేశీ సంస్థానాలు ఉండగా.. 8 మినహా మిగతావి భారతదేశంలో విలీనమయ్యాయి. అవి కూడా 1956లో రాష్ట్రాల పునర్విభజన చట్టం ప్రకారం విలీనమై, దేశమంతా పార్లమెంటరీ వ్యవస్థ క్రింద వచ్చింది. రాజ్యాంగంలోని పీఠిక, ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు, ప్రాథమిక బాధ్యతలు ప్రజలకు కవచాలయితే, మిగిలిన విభాగాలు రాజ్యాన్ని తీర్చిదిద్దడానికి అవసరమైన మార్గాలు. మన రాజ్యాంగంలో జీవించే హక్కు, చట్టం అందరికీ సమానంగా రక్షణ కల్పించే హక్కు, స్వేచ్ఛ, దోపిడీకి వ్యతిరేకంగా రక్షణ, మత స్వేచ్ఛ హక్కు, అల్ప సంఖ్యాకులకు రక్షణ, ఆ హక్కుల్ని పొందడానికి అవసరమైతే దేశ అత్యున్నత న్యాయస్థానానికి వెళ్లే ప్రత్యేక హక్కు కల్పించబడ్డాయి. అంతేకాదు శాసనాలు చేసేటప్పుడు ఏఏ విషయాలు దృష్టిలో పెట్టుకోవాలన్నది కూడా ఆదేశిక సూత్రాల్లో పొందుపరిచారు. అందరికీ సమానంగా సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కల్పించడం ద్వారా ప్రజల సంక్షేమం పెంపొందించాలని, సంపద ఏ కొద్ది మంది చేతుల్లో కేంద్రీకృతం కాకుండా అందరికీ అందేటట్లు చూడటం, పనివారికి తగిన నిబంధనలు, పని అందేటట్లు, విద్యకు అవకాశం కల్పించడం, వెనుకబడిన వర్గాలకు విద్య, ఆర్థిక పురోభివృద్ధికి అవకాశాలు కల్పించడం, మద్యపానాన్ని నిరోధించి ప్రజల ఆరోగ్య, పౌష్టికాహార స్థితిని మెరుగు పరచడం, వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడం వంటివి ముఖ్యమైనవి. అలాగే 1977లో పౌరుల ప్రాథమిక బాధ్యతలను గుర్తుచేస్తూ ఒక అధ్యాయాన్ని చేర్చారు. దేశం, రాష్ట్రాలలో యంత్రాంగాన్ని ముందుకు నడిపించడం కోసం, కార్యనిర్వాహక వర్గం, శాసన, న్యాయ రంగాలు ఎలా ఉండాలి అన్న విషయాలు పొందుపరిచారు. అమెరికా మాదిరిగా మన కార్యనిర్వాహక శాఖ, శాసనస శాఖ వేర్వేరుగా కాకుండా మిళితమై ఉంటాయి. మనది అధ్యక్ష తరహా పాలన కాదు. పార్లమెంట్/ శాసనసభలోని సభ్యులే మంత్రులై కార్యనిర్వాహక శాఖ విధుల్ని నిర్వహిస్తారు. ఈ మూడు వ్యవస్థలు తమ పరిధులు దాటి ఇతర శాఖల్లో జోక్యం చేసుకోవడం మంచిది కాదు. రాజ్యాంగానికి మూల స్తంభాలైన శాసన, కార్యనిర్వహణ, న్యాయ వ్యవస్థలు ప్రాథమికంగా స్వతంత్రమైనవి కానప్పటికీ ఒకదానిపై ఒకటి పరస్పరం ఆధారపడి ఉంటాయి. ఈ మూడింటి కంటే రాజ్యాంగమే గొప్పది.

74వ వార్షికోత్సవం జరుపుకోనున్న ఎన్‌సీసీ; అమరవీరులకు జాతీయ యుద్ధ స్మారకం వద్ద నివాళులు అర్పించిన రక్షణ శాఖ కార్యదర్శి

న్యూఢిల్లీ, నవంబర్ 26:1948 లో ఏర్పాటైన, ప్రపంచంలోనే అతి పెద్ద యూనిఫారంతో కూడిన యువజన సంస్థ నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్‌సీసీ) నవంబర్ 27, 2022న 74వ వార్షికోత్సవం జరుపుకోనుంది. ఈ సందర్భంగా, రక్షణ శాఖ కార్యదర్శి శ్రీ గిరిధర్ అరమణె పుష్పగుచ్ఛంతో అమరవీరులకు నివాళులు అర్పించారు. ఎన్‌సీసీ తరపున, నవంబర్ 26, 2022న కొత్త దిల్లీలోని జాతీయ యుద్ధ స్మారకం వద్ద నివాళులు అర్పించారు.

ఎన్‌సీసీ గత కొన్నేళ్లుగా విస్తృతంగా అభివృద్ధి చెందిందని, జాతి నిర్మాణానికి సహకరించే ప్రతి ప్రయత్నంలోనూ యూనిఫారంలోని యువత చేతులు కలిపిందని ఈ సందర్భంగా రక్షణ శాఖ ప్రశంసించారు. ఎన్‌సీసీ వ్యవస్థాపక దినోత్స వాన్ని అన్ని రాష్ట్ర రాజధానుల్లోనూ జరుపుతారు. మార్చ్ ఫాస్ట్, సాంస్కృతిక కార్యక్రమాలు, సామాజిక అభివృద్ధి కార్యక్రమాల్లో క్యాడెట్లు పాల్గొంటారు.

దేశంలో అతి పెద్ద స్వచ్ఛత కార్యక్రమం అయిన పునీత్ సాగర్ అభియాన్ నుంచి ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ క్యాంపులు, స్వచ్ఛ భారత్ ప్రచారం, హర్ ఘర్ తిరంగా, ఎక్స్ యోగ్దాన్ (కొవిడ్ ఉపశమన శిబిరాలు), వరకు ఏ ఒక్క సంస్థ చేపట్టలేని అతి పెద్ద కార్యక్రమాల్లో ఎన్‌సీసీ క్యాడెట్లు భారీ, శాశ్వత ముద్ర వేశారు. ఇటీవలి కాలంలో లక్ష మంది యువ క్యాడెట్‌లను చేర్చుకోవడం ద్వారా దేశంలోని తీర ప్రాంత, సరిహద్దు ప్రాంతాల్లోనూ ఎన్‌సీసీ విస్తరించింది. ఇది, ఈ ప్రాంతాల్లోని యువతను సాయుధ దళాలో చేరడానికి, జాతి నిర్మాణంలో సహకరించడానికి ప్రేరేపించింది.

'యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్స్'లో (వైఈవీ) భాగంగా, తన క్యాడెట్‌లను శాంతి ఉ ఐక్యత రాయబారులుగా 25కు పైగా దేశాలకు ఎన్‌సీసీ పంపింది. తద్వారా, అంతర్జాతీయ సంబంధాల వృద్ధి వేదికగా నాలుగు దశాబ్దాలుగా నిలుస్తోంది. వైఈపీ కింద 30కి పైగా మిత్రదేశాల క్యాడెట్‌లకు ఎన్‌సీసీ ఆతిథ్యం ఇచ్చింది. ఎన్‌సీసీ బహుముఖ కార్యకలాపా లు, విభిన్న పాఠ్యాంశాలు స్వీయ అభివృద్ధి దిశగా యువతకు ప్రత్యేక అవకాశాలను అందిస్తాయి. అనేక మంది క్యాడెట్‌లు క్రీడలు, సాహసాల్లో అద్భుత ప్రతిభతో దేశం ఉ సంస్థ గర్వపడేలా చేశారు.

జయదీప్ ముఖర్జీ డాక్యుమెంటరీ "అదర్ రే: ది ఆర్ట్ ఆఫ్ సత్యజిత్ రే" ఇఫ్ఫి 53లో ప్రదర్శన

న్యూఢిల్లీ, నవంబర్ 26:సత్యజిత్ రే సృజనాత్మకతపై నా దృక్పథాన్ని చూపించడానికి ప్రయత్నించాను: జయదీప్ ముఖర్జీ సృజనాత్మక మేధావి అయిన రే మూలాలను "అదర్ రే: ది ఆర్ట్ ఆఫ్ సత్యజిత్ రే" వివరించింది: జయదీప్ ముఖర్జీ

ఇఫ్ఫి 53లో 'సత్యజిత్ రే' మీద ప్రత్యేక విభాగం ఏర్పాటు చేశారు. జయదీప్ ముఖర్జీ తీసిన 34 నిమిషాల నాన్-ఫీచర్ ఫిల్మ్ "అదర్ రే: ది ఆర్ట్ ఆఫ్ సత్యజిత్ రే"ను ఇండియన్ పనోరమా విభాగంలో 24 నవంబర్ 2022న ప్రదర్శించారు. మీడియా సహా ఇతర ప్రతినిధులతో సంభాషించడం కోసం పీఐబీ నిర్వహించిన ఇఫ్ఫి "టేబుల్ టాక్స్"లో దర్శకుడు జయదీప్ ముఖర్జీ పాల్గొన్నారు. 'రే'లోని మేధావి గురించి తన దృక్పథాన్ని వివరించే జీవిత చరిత్ర డాక్యుమెంటరీగా "అదర్ రే: ది ఆర్ట్ ఆఫ్ సత్యజిత్ రే" నిర్మించినట్లు వెల్లడించారు.

రే'లోని సృజనాత్మక కోణాలైన బొమ్మలు గీయడం, అందంగా రాయడం, సంగీతాన్ని స్వరపరచడం, దర్శకత్వం గురించి ఈ చిత్రంలో సంపూర్ణంగా వివరించినట్లు ముఖర్జీ చెప్పారు. తాత ఉపేంద్ర కిషోర్ రే చౌధురి, తండ్రి సుకుమార్ సేన్ నుంచి 'రే'కు సృజనాత్మకత వారసత్వంగా అందిందని, శాంతినికేతన్‌లో నందలాల్ బోస్, ఇతర దిగ్గజాల వద్ద తీసుకున్న శిక్షణ రే రచనలలో స్పష్టంగా ప్రతిబింబిస్తుందని వెల్లడించారు.

ప్రకటనల సంస్థ డీజే కేమార్‌లో సంవత్సరాల పాటు జూనియర్ విజువలైజర్‌గా గడపడం, ప్రొఫెసర్ అలెక్స్ అరోన్సన్ నుంచి పాశ్చాత్య సంగీతాన్ని నేర్చుకోవడం వంటివి రే వ్యక్తిత్వాన్ని మలిచిన తీరును కూడా ఈ చిత్రం వెల్లడించిందని శ్రీ ముఖర్జీ తెలిపారు. ఆయన సినిమాల్లోని నేపథ్య సంగీతంలో అవి ప్రతిబింబిస్తాయని చెప్పారు.

అదర్ రే ఆలోచన గురించి తాను స్వయంగా సత్యజిత్ రేతో ఎలా చర్చించాడో ముఖర్జీ గుర్తుచేసుకున్నారు. అయితే దానికి రూపాన్ని ఇవ్వడానికి అనేక దశాబ్దాలు కష్టపడాల్సి వచ్చిందని చెప్పారు. 2007లో కోల్‌కతాలో జరిగిన ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించిన రే పెయింటింగ్‌లు, ఇతర సృజనాత్మకతల ఛాయాచిత్రాలను తీయడం, లండన్‌లో ఉన్న సర్ రిచర్డ్ అటెన్‌బరో సహా రే ఇతర స్నేహితుల నుంచి వివరాలు తెలుసుకోవడం గురించి శ్రీ ముఖర్జీ వెల్లడించారు.

మరో 2-3 సంవత్సరాల్లో రాబోతున్న రిత్విక్ ఘటక్, మృణాల్ సేన్ శత జయంతి ఉత్సవాలను దృష్టిలో పెట్టుకుని వారి గురించి కూడా డాక్యుమెంటరీలు తీయాలని భావిస్తున్నట్లు దర్శకుడు చెప్పాడు.

"ది వన్ అండ్ ఓన్లీ రే" అనే విభాగాన్ని కూడా ఇక్కడ ఏర్పాటు చేశారు. దేశవ్యాప్తంగా ఉన్న చలనచిత్ర ఔత్సాహికులు సరికొత్తగా మార్చిన రే చలనచిత్రాల పోస్టర్ల పోటీ ఇది. సత్యజిత్ రే నిర్మించిన రెండు అత్యుత్తమ చిత్రాలను కూడా ఇఫ్ఫి 2022లో ప్రదర్శిస్తున్నారు. అవి, 1977లో తీసిన శత్రంజ్ కే ఖిలాడి, 1989లో తీసిన గణశత్రు.

"ఫిక్షేషన్" చలన చిత్రం సిగ్మండ్ ఫ్రాయిడ్ మరియు కొరియా అధివాస్తవిక సినిమాల నుండి ప్రేరణ పొందింది : దర్శకుడు మెర్సిడెస్ బ్రైస్ మోర్గాన్

న్యూఢిల్లీ, నవంబర్ 26:53వ భారత అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో, మిడ్ ఫెస్ట్ చలన చిత్రంగా, అంతర్జాతీయ ప్రీమియర్, మెర్సిడెస్ బ్రైస్ మోర్గాన్ దర్శకత్వం వహించిన మొట్టమొదటి చిత్రం, "ఫిక్షేషన్" ను ప్రదర్శించారు. ఇది ఒక అధివాస్తవిక, మానసిక ఉద్రేకాలను రేకెత్తించే చిత్రం. ఇది సమాజంలోని వాస్తవికతను వెలుగులోకి తీసుకువచ్చి, దుర్వినియోగ దారులను ప్రోత్సహించే శక్తులను బహిర్గతం చేస్తుంది, అదేవిధంగా, దుర్వినియోగం వల్ల దెబ్బతిన్న వారిని కూడా వెలుగులోకి తీసుకు వస్తుంది. చలన చిత్రోత్సవం సందర్భంగా పి.ఐ.బి. ఇఫ్ఫి 'టేబుల్ టాక్స్' లో మీడియాతోనూ, ఇతర ప్రతినిధులతోనూ, "ఫిక్షేషన్" డైరెక్టర్ మెర్సిడెస్ బ్రైస్ మోర్గాన్ మాట్లాడుతూ, సిగ్మండ్ ఫ్రాయిడ్ తో పాటు అతని ప్రసిద్ధ రోగి డోరా యొక్క కేస్ స్టడీ నుండి తన చిత్రం ప్రేరణ పొందిందని అన్నారు. ఇది ఒక అధివాస్తవిక చిత్రం కావడంతో, అమెరికా సినిమాల్లో సర్రియలిజం అంతగా లేనందువల్ల, "ఫిక్షేషన్" చిత్రం యూరోపియన్ మరియు కొరియా సినిమాల నుంచి కూడా ప్రేరణ పొందింది.

ఈ చిత్రం ప్రారంభం గురించి దర్శకురాలు వివరిస్తూ, ఈ కథ ఆమెకి, ఆమెకి తెలిసిన అనేక మంది మహిళలకు చాలా వ్యక్తిగతమైనదని చెప్పారు. "ఎక్కడైతే ప్రజలు ఏకాంత ప్రదేశాలలో నివసిస్తారో, ఎక్కడైతే మీరు పరిమిత వ్యక్తులకు మాత్రమే తెలుస్తారో, అలాంటి చాలా చిన్న పట్టణంలో నేను పెరిగాను. ఎవరైనా ఒక విషయం వాస్తవమని చెప్పినప్పుడు, అది నిజమో అబద్ధమో మనం కనీసం తెలుసుకోలేము. మీరు ఈ వాస్తవిక వైదానంలో ఇరుక్కోబోతున్నారు. మనకు ఖచ్చితంగా తెలియని ఈ విషయాలను మనం సందేహిస్తూ, మనకి మనం ప్రశ్నించుకోవడంతో పాటు, మన చుట్టూ ఉన్నవారిని కూడా ప్రశ్నించడం ప్రారంభిస్తాము. ఒక చిత్ర నిర్మాతగా మన వీక్షకులకు అలాంటి అధివాస్తవిక అనుభూతిని అందించాలని కోరుకుంటున్నాను" అని పేర్కొన్నారు.

మానసిక సంబంధమైన చిత్రాలపై తనకున్న ప్రేమను మెర్సిడెస్ బ్రైస్ మోర్గాన్ వెల్లడిస్తూ, ప్రేక్షకులు సినిమా చూస్తున్నంత సేపు ముందు ఏమి జరుగుతుందా అని ఆలోచిస్తూ, పాత్రలతో జీవించే విధంగా వారిని ప్రేరేపించాలని తాను కోరుకున్నట్లు, చెప్పారు. ఒక ప్రశ్నకు ఆమె సమాధానం చెబుతూ, సినిమాలోని ప్రతి పాత్ర వారి స్వంతమైన విభిన్న మార్గాల్లో కథను ముందుకు నడిపిస్తాయని, పేర్కొన్నారు.

''ఫిక్షేషన్'' అనేది ఒక ప్రయోగాత్మక చిత్రానికీ, మాస్ మార్కెట్ హాలీవుడ్ బ్లాక్ బస్టర్ కు మధ్య చక్కటి సమ్మేళనం అని ఈ సంభాషణలో పాల్గొన్న ఈ చిత్ర ప్రధాన నిర్మాత మాక్స్ టాప్లిన్ పేర్కొన్నారు. "విషయ పరంగా ఇది ప్రయోగాత్మకంగా ఉండవచ్చు. అయితే అదే సమయంలో కమర్షియల్ మాస్ మార్కెట్ సినిమాకి సంబంధించిన అన్ని అంశాలు ఇందులో ఉన్నాయి. ఇందులో చాలా ఉత్సాహంతో పాటు, దృశ్య పరంగా, శబ్ద పరంగా మంచి ప్రేరేపణ ఉంది. గొప్ప ప్రదర్శన. ఇది ఏ విషయంలోనూ, దేనికీ తీసిపోదు.", అని ఆయన ప్రశంసించారు.

స్వతంత్ర చిత్రనిర్మాణం చాలా కష్టమైనదనే వాస్తవాన్ని అంగీకరించినప్పటికీ, మాక్స్ టాప్లిన్, దాని గురించి పెద్దగా నిరాశ పడలేదు. ఈ నేపథ్యంలో, కొంచెం విచిత్రమైన, విభిన్నమైన విషయాలు, పరిస్థితులపై తీసిన చాలా సినిమాలు విశేషమైన ప్రేక్షకాదరణ పొందాయని చెప్పవచ్చు. "అయితే, స్వతంత్ర చిత్ర నిర్మాతలు, చిత్ర నిర్మాణానికి అవసరమైన నిధులు ఎలా సేకరించాలో గుర్తించాలి. వారి సినిమా విలువల పరంగా ఎంత ఉన్నతమైనదో ఇతర వ్యక్తులకు వివరించి, వారిని ఒప్పించగలగాలి" అని ఆయన అభిప్రాయపడ్డారు.

ఒక అసాధారణ హత్య విచారణలో భాగంగా శిక్ష విధించే ముందు ఒక యువతి మానసిక వైద్య పరీక్ష చేయించుకుంది. అయితే, ఆ పరీక్షలు మరింత వ్యక్తిగతంగా, భయానకంగా మారడంతో, ఆమె తన వైద్యుల నిజమైన ఉద్దేశాలను ప్రశ్నించడం ప్రారంభించింది. ఒక సాంప్రదాయ విరుద్ధమైన సంస్థ కోసం, గుర్తుపట్టలేని ఒక నేరానికి పాల్పడిన డోరా అనే యువతి పాత్రలో మ్యాడీ హాసన్ నటించారు. నిరంతరాయంగా మత్తుమందులు, కఠినమైన మానసిక మూల్యాంకన శ్రేణికి లోబడి, ఒక అంతుచిక్కని సత్యాన్ని ఒప్పుకోవలసిందిగా డోరా ను బలవంతం చేస్తారు.

మెర్సిడెస్ బ్రైస్ మోర్గాన్ ఒక అవార్డు గెలుచుకున్న లాటిన్ దర్శకుడు. మెర్సిడెస్ తొలి చలన చిత్రం 'ఫిక్షేషన్' టొరంటో అంతర్జాతీయ చలన చిత్రోత్సవం లో ప్రదర్శించబడింది. ఏ.ఎం.సి. షడర్ తో ఆమె రెండవ ఫీచర్ ఫిలిం 'స్పూన్ ఫుల్ ఆఫ్ షుగర్' అమెరికా లోని టెక్సాస్ లో జరిగిన ఫెంటాస్టిక్ ఫెస్ట్ లో ప్రదర్శించబడింది. ఎం.జి.ఎం., ఫేస్ బుక్ వాచ్, స్నాప్ చాట్, న్యూ ఫోరమ్, ఎకో, ప్రాజెక్ట్ గ్రీన్ లైట్ / అడాప్టివ్ వంటి అనేక స్టూడియోల కోసం మెర్సిడెస్, ధారావాహిక కార్యక్రమాలకు దర్శకత్వం వహించారు.

ప్రియాంక గాంధీ తెలంగాణ కాంగ్రెస్ పగ్గాలు ?

హైదరాబాద్ నవంబర్26 (ఎక్స్ ప్రెస్ న్యూస్); తెలంగాణ కాంగ్రెస్ లో కుమ్ములాటలు తగ్గడం లేదు. ఒక్కో సీనియర్ నేత కమలం గూటికి చేరిపోతున్నారు. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి వ్యవహారశైలి నచ్చడం లేదంటూ వైదొలుగుతున్నారు.టీడీపీ నుంచి వచ్చిన రేవంత్ రెడ్డి అందరినీ కలుపుకొని పోవడంలో విఫలమయ్యారన్న భావన ఏర్పడుతోంది. అందుకే సీనియర్లు చేజారిపోకుండా కాంగ్రెస్ హైకమాండ్ రంగంలోకి దిగింది.ప్రియాంక గాంధీ.. కాంగ్రెస్ లో సోనియా రాహుల్ తర్వాత అత్యంత క్రియాశీలక నేతగా ఉన్నారు. అందుకే దేశంలోని అతిపెద్ద రాష్ట్రం ఉత్తరప్రదేశ్ బాధ్యతలను గత సారి ఆమె చేతుల్లో పెట్టారు. అక్కడ యోగిని ఆమె ఓడించలేదు. సరికదా కనీస పోటీనివ్వలేకపోయారు. ఇక యూపీలో రాహుల్ గాంధీ కూడా ఎంపీగా గెలవలేదంటే కాంగ్రెస్ పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.అయితే యూపీలో పోయిన పరువును తెలంగాణలో దక్కించుకునేందుకు కాంగ్రెస్ కసరత్తు చేస్తోంది. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి రాకతో బలోపేతమైన తెలంగాణ కాంగ్రెస్ ను అధికారం దిశగా నడిపించేందుకు రెడీ అవుతోంది. ఈ క్రమంలోనే సీనియర్ల అసమ్మతితో ఆగమాగమైన తెలంగాణ కాంగ్రెస్ ను పట్టాలెక్కించడమే ధ్యేయంగా ప్రియాంక గాంధీ పావులు కదుపుతున్నారు.తెలంగాణ కాంగ్రెస్ పై జాతీయ నాయకత్వం ఫోకస్ చేసింది. ఈ క్రమంలోనే ప్రియాంక గాంధీ తెలంగాణ బాధ్యతలు తీసుకుంటారని ఆ పార్టీ నేత మధుయాష్కీ తెలిపారు. పార్టీకి ప్రజల మద్దతు ఎందుకు లేదనే దానిపై సమీక్ష జరగాల్సిన అవసరం ఉందన్నారు. దీనిపై సమీక్ష సమావేశం జరుగుతుందని చెప్పారు. సమీక్షలతో పాటు దిద్దుబాటు చర్యలు కూడా ఉంటాయని స్పష్టం చేశారు.

భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లో రాహుల్ ప్రియాంక మార్క్ స్పష్టంగా కన్పించనుంది. రాహుల్ ప్రియాంక గాంధీలు తమకంటూ ఓ టీమును సెట్ చేసుకునే పనిలో పడ్డారని సమాచారం. ఈ టీముతోనే వచ్చే పార్లమెంట్ ఎన్నికలకు వెళుతారనే టాక్ విన్పిస్తుంది. అందుకే ప్రియాంకకు ఈ బాధ్యతలు అప్పజెప్పబోతున్నారని సమాచారం.

రేవంత్ రెడ్డి వల్ల సీనియర్లు దూరం కాకుండా చేయడం.. రేవంత్ తో సీనియర్లకుఉన్న సమస్యలు తీర్చడం.. దీంతోపాటు ముగ్గురు వర్కింగ్ ప్రెసిడెంట్ల తొలగింపులనకు రంగం సిద్ధం చేస్తున్నారు. అసమ్మతి రాజేస్తున్న జగ్గారెడ్డిని ఆ బాధ్యతల నుంచి తొలగించారు. ఇక అజారుద్దీన్ పనిచేయడం లేదు. దీంతో వర్కింగ్ ప్రెసిడెంట్లను తీసేసి కొత్తవారిని పెట్టాలనుకుంటున్నారు.ముఖ్యంగా గెలుపు అవకాశాలున్న రాష్ట్రాలపై ఫోకస్ చేసినట్టు సమాచారం. తెలంగాణ ఈసారి విజయంపై ఆశతోనే కీలకమైన ఈ రాష్ట్రానికి ప్రియాంకను ఇన్చార్జిగా పెట్టినట్టు తెలుస్తోంది

దళితబందు దళితులందరికా? ఎంపిక చేసిన వారికేనా?

-ఎంపిక ప్రక్రియ ఎలా జరుగుతుందో తెలియక దళితుల్లో ఆందోళన

సంగారెడ్డి, నవంబర్, 26 (నేటి నిజం ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మొదటి విడత దళిత బంధు పథకాన్ని నారాయణఖేడ్ మండలంలోని రుద్రారం గ్రామంలో ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ప్రారంభించారు. గ్రామంలో 100 కుటుంబాలకు ప్రతి కుటుంబంలో ఏ ఒక్కరు తప్పిపోకుండా అందరికీ పది లక్షల విలువ గల యూనిట్లను వివిధ రకాలుగా టిఆర్ఎస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ఆదేశానుసారంగా పంపిణీ జరిగినప్పటికీ మొదటి ట్రయల్ లోనే అవకతవకలు జరిగినట్లు దళితులు ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికీ కొందరికి పంపిణీ జరగలేదని చెప్పవచ్చు. రెండో విడత దళిత బందు కోసం దళితులను దరఖాస్తులు చేసుకోమని గ్రామాలలో సర్పంచులు అధికారులు చెబుతున్నారు. అయితే దళితులు దళిత బంధు కోసం సర్పంచులను అధికారులను ఆశ్రయిస్తే గ్రామానికి నలుగురికి ఐదుగురికి మాత్రమే దళిత బంధు వచ్చిందని, గ్రామాలలో టిఆర్ఎస్ పెత్తందారి నాయకులు వారికి ఇష్టం వచ్చిన వారి పేర్లు మాత్రమే నమోదు చేసుకోవడంతో అనేక మంది దళితులు నిరాశకు గురవుతున్నారు. మొదటి విడతలో రుద్రారం గ్రామంలోని అన్ని దళిత కుటుంబాలకు దళిత బంధు కల్పించి ప్రస్తుతం రెండో విడతలో ఊరికి 5, 6 మందికి మాత్రమే దళిత బందు వచ్చిందని అధికారులు చెప్

నిరుద్యోగులకు శుభవార్త.. భారీ నోటిఫికేషన్‌కు పోస్టుల ఆమోదం

హైదరాబాద్, నవంబర్ 26: రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఖుషీ ఖబర్ అందించింది. గ్రూప్-4 పోస్టుల భర్తీకి సర్కార్ ఆమోదం తెలిపింది. 9168 పోస్టుల భర్తీకి శుక్రవారం అనుమతులు మంజూరీ చేసింది. ఈ పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ ఆమోదం తెలిపినట్లుగా మంత్రి హరీష్‌రావు ప్రకటించారు. నిర్దేవిత ప్రకటించిన 9168 గ్రూప్-4 పోస్టులను టీఎస్‌పీఎస్సీ ద్వారా భర్తీ చేయనున్నారు. సీఎం కేసీఆర్ హామీకి అనుగుణంగా ఉద్యోగాలు భర్తీ చేయనున్నామని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆశావహులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం 80039 ఉద్యోగాల భర్తీకి నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ఇప్పటికే 52వేల ఉద్యోగాల భర్తీకి అనుమతులను దశలవారీగా జారీ చేసింది. 18వేల కానిస్టేబుల్, ఎస్సై ఉద్యోగాలతోపాటు గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ఇప్పటికే పూర్తయింది. మిగతా పోస్టుల భర్తీకి వీలుగా అన్ని సంబంధిత విభాగాలు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాయి.

అయితే రాష్ట్రంలో గిరిజన రిజర్వేషన్ల ప్రకటనతో భర్తీ ప్రక్రియకు కొంత ఆటంకం ఎదురైంది. ఉద్యోగ ఖాళీల ప్రతిపాదనల్లో జనాభా ఆధారంగా గిరిజనులకు రిజర్వేషన్ల ఫలాలను ప్రభుత్వం అందించేందుకు 6నుంచి 10శాతానికి పెంచిన సంగతి తెలిసిందే. 10శాతం రిజర్వేషన్లతో 100 రోస్టర్ పాయింట్లలో 10పాయింట్లను రిజర్వ్ చేస్తూ అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రతిపాదనలకు సవరణలు పూర్తయ్యాయి. ఒక్కో జిల్లాలో 74 విభాగాలలో కసరత్తు పూర్తికి చేరడంతో ఇక వరుసగా నోటిఫికేషన్లకు అడ్డంకులు తొలిగాయి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలలో 9వేల ఉద్యోగాలకు, గ్రూప్-2, గ్రూప్-3 పోస్టులపై ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. త్వరలో ఈ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయనున్నారు.

ప్రజాభిప్రాయ సేకరణకు ఏర్పాట్లు.. భారీగా మోహరించిన పోలీసులు..

రంగారెడ్డి, నవంబర్ 26: యాచారం మండలంలో మైనింగ్ జోన్ ఏర్పాటు విషయమై మండల కేంద్రం పరిధిలో ఈ రోజు భారీ బందోబస్తు మధ్య అధికారులు ప్రజాభిప్రాయ సేకరణకు ఏర్పాటు చేశారు. శుక్రవారం తెరాస నేతలు టెంట్లను కూల్చివేయడంతో ఈరోజు ఉదయం అధికారులు మళ్లీ టెంట్లను ఏర్పాటు చేసి ప్రజాభిప్రాయ సేకరణ కోసం సభను నిర్వహిస్తున్నారు. యాచారం మండల పరిధిలోని మొండి గౌరెల్లి, యాచారం గ్రామ పరిధి మధ్యలో మైనింగ్ ఏర్పాటు చేసేందుకు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

ఈ కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు బీజేపీ, తెరాస పార్టీ నేతలతో పాటు రైతులు, గ్రామస్తులు కూడా ఈ సభను అడ్డుకునేందుకు చూస్తున్నారు. వారిని అడ్డుకొని సమావేశం సాఫీగా సాగేందుకు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాట్లను చేశారు. సభ సాఫీగా కొనసాగుతుందా లేక నేతలు, ప్రజలు అడ్డుకోవడంతో మధ్యలోనే ఆగిపోతుందా తెలియాల్సి ఉంది. మైనింగ్ జోన్ వద్దని విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి.. లోకల్ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఐనా ఏర్పాట్లు జరుగుతుండటం చర్చనీయాంశంగా మారింది.

రాజ్యాంగం చాలా గొప్పది : సీఎం జగన్

అమరావతి: నవంబర్ 26: రాజ్యాంగం చాలా గొప్పదని, మనకు క్రమశిక్షణ నేర్పే మంచి పుస్తకం అని ఏపీ సీఎం జగన్ అన్నారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఏపీ సీఎం జగన్, ఏపీ గవర్నర్ విశ్వభూషణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ? నిరుపేదలకు, అనగారిన వర్గాలకు అధికార దుర్వినియోగం జరిగినప్పుడు వారి రక్షణకు ఈ రాజ్యాంగం ఎంతో దోహపడింది. దేశంలో అన్ని రకాల వర్గాల వారు స్వేచ్ఛగా జీవించేలా రాజ్యాంగంలో చట్టాలను పొందుపర్చడం జరిగిందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం నిర్మించిన అబేద్కర్ గొప్ప వ్యక్తి అన్నారు. ఏపీలో రాజ్యంగంలో చెప్పిన విధంగా గ్రామ స్వరాజ్యం అమలు చేయడం జరిగిందన్నారు. పాఠశాల్లో అన్ని వర్గాల వారికి సమానత్వం కల్పించడం జరిగిందన్నారు. ఇంగ్లిష్ మీడియంతో చదువులు చెప్పడం జరుగుతుందన్నారు. ప్రత్యక రిజర్వేషన్లను సైతం అమలు చేయడం జరుగుతుందన్నారు. అన్ని వర్గాలను బలోపేతం దిశగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.

లాక్‌డౌన్ తీసిన ప్రాణాలు.. భవనంలో మంటలు చెలరేగి 10 మంది దుర్మరణం

బీజింగ్, నవంబర్ 26: చైనాలో కరోనా కట్టడి కోసం విధించిన లాక్‌డౌన్ నిబంధనలు 10 మంది ప్రాణాలు తీశాయి. అక్కడ కరోనా మహమ్మారి విజృంభిస్తుండటంతో నిబంధనలను కఠినతరం చేశారు. కరోనా ప్రభావం తీవ్రంగా ఉన్న ప్రాంతాల్లో అయితే జనం ఇండ్ల నుంచి బయటికి రాకుండా గేట్లకు బయటి నుంచి తాళాలు వేస్తున్నారు.

చైనాలోని గ్జింజియాంగ్ ప్రావిన్స్ రాజధాని ఉరుమ్‌ఖ్వీలో కూడా కరోనా మహమ్మారి కలకలం రేపుతున్నది. దాంతో లాక్‌డౌన్ నిబంధనల్లో భాగంగా స్థానిక అధికారులు.. జనం బయటికి రాకుండా వివిధ నివాస సముదాయాల గేట్లకు తాళాలు వేశారు. ఈ క్రమంలో ఉరుమ్‌ఖ్వీ సిటీలోని తియాన్‌షాన్ జిల్లాలోని ఓ రెసిడెన్షియల్ కాంప్లెక్స్‌లో గత గురువారం రాత్రి భారీ అగ్నిప్రమాదం సంభవించింది.

ప్రమాదాన్ని గమనించి జనం ఇండ్ల నుంచి బయటికి వచ్చేందుకు ప్రయత్నించగా ఎక్కడికక్కడ తాళాలు వేయడంతో కుదరలేదు. దాంతో చూస్తుండగానే మంటలు భవనం అంతటా వ్యాపించాయి. ఈ ప్రమాదంలో 10 మంది సజీవ దహనమయ్యారు. మరో 9 మందికి తీవ్ర గాయాలయ్యాయి. లాక్‌డౌన్ కారణంగా బిల్డింగ్ చుట్టూ కార్లు పార్క్‌చేసి ఉండటంతో అగ్నిమాపక సిబ్బంది రెస్క్యూ ఆపరేషన్‌కు ఆటంకంగా మారింది. ఆలస్యం జరిగి ఉండకపోతే మరికొందరి ప్రాణాలైనా దక్కేవని స్థానికులు చెబుతున్నారు.

వీధివాసుల పారిశుద్ధ్య సమస్యలను ప్రతిబింబించిన మరాఠీ ఫిలిం 'రేఖ'

న్యూఢిల్లీ, నవంబర్ 26:వీధుల్లో నివాసంఉండే అభాగ్యుల రోజువారీ జీవన పోరాటం, వారు ఎదుర్కొనే పరిశుభ్రత-పారిశుధ్య సమస్యలు, వారి సమస్యలపై సమాజం ప్రదర్శించే మురికి వైఖరిని వివరించే ఒక చనలచిత్రాన్ని గురువారం 53వ భారత అంతర్జాతీయ చలనచిత్రోత్సవ(ఐ.ఎఫ్.ఎఫ్.ఐ.) వేదికపై ప్రదర్శించారు. ఇండియన్ పనోరమా కేటగిరీలో నాన్-ఫీచర్ విభాగం క్రింద ఈ చిత్రాన్ని ప్రదర్శించారు. 'రేఖ' అనే ఈ మరాఠీ సినిమా దర్శకుడు శేఖర్ బాపు రణ్‌ఖాంబే మహారాష్ట్రంలోని సాంగ్లీ నివాసి. ఈ చిత్రం గురించి ఆయన మాట్లాడుతూ "వీధుల్లో నివాసం ఉండే వారికి మనం తలుపులు మూసివేశాం. కానీ మనం ఇలా ఎందుకు చేస్తున్నాం? వారి దుర్భర జీవితానికి గల కారణాన్ని తెలుసుకోవాలనే తపన, వీధివాసుల పట్ల సమాజపు నిర్లక్ష్య వైఖరి. ఈ కారణాలతోనే నేను ఏడాదిన్నర కాలంగా ఈ సినిమా ప్రాజెక్ట్‌పై పరిశోధన చేయాల్సి వచ్చింది." అని అన్నారు. రోడ్లపై నివసించే మహిళలు తమ జీవితంలో ఎదుర్కొనే ఇబ్బందులను చిత్రీకరిస్తూనే, వారి బహిష్టు సమయంలో దుర్భరమైన పారిశుద్ధ్యలోపాలపై కూడా ఈ చిత్రంలో దృష్టిని కేంద్రీకరించారు. "ఈ విషయంపై పరిశోధన చేస్తున్నప్పుడు, వారి వాస్తవిక పరిస్థితులు నన్ను ఎంతో విస్మయానికి గురిచేశాయి. ఈ దుర్భర పరిస్థితుల్లో నెలల తరబడి స్నానం చేయడానికి కూడా వారికి అవకాశం ఉండదు" అని శేఖర్ బాపు రణ్‌ఖాంబే అన్నారు.

ఈ చిత్రంలో రేఖ అనే కథానాయిక రోడ్డు పక్కనే నివసిస్తూ ఉంటుంది. ఫంగల్ స్కిన్ ఇన్ఫెక్షన్ అనే చర్మ సంబంధమైన రుగ్మతతో బాధపడుతూ ఉంటుంది. అయితే, ఇందుకు డాక్టర్ మందు ఇస్తూ, స్నానం చేసిన తర్వాతనే వాడాలని ఆమెకు సూచిస్తాడు. అయితే ఇందుకు ఆమె భర్త అడ్డుచెబుతూ ఆమెపట్ల అమర్యాదరకంగా ప్రవర్తిస్తాడు. రేఖ స్నానం చేయడానికి ప్రయత్నించినా, ఆమెతో పాటు నివసించే మహిళలు కూడా అందుకు అడ్డు చెబుతారు. ఇందుకు వారు చెప్పిన కారణంతో రేఖ విస్మయానికి గురవుతుంది. దీనితో చివరకు ఆమె ఎటూతోచని సంకటంలో చిక్కుకుంటుంది. రుగ్మతనుంచి తాను బయటపడాలంటే, స్నానం చేయాలని, అందుకు తన భర్తను కూడా వదలిపెట్టాలని ఆమె నిర్ణయించుకుంటుంది, తద్వారా ఇన్‌ఫెక్షన్‌ను ఎదుర్కోవటానికి తనకు వీలుంటుందను ఆమె భావిస్తుంది. పరిశుభ్రంగా ఉండేందుకు ఆమె ఎన్ని కష్టాలు పడిందో ఈ చిత్రం విపులంగా వివరిస్తుంది.

చిత్ర తారాగణంలో మహారాష్ట్రకు చెందిన వగా (రంగస్థల) కళాకారులు ఉన్నారు. వారెవరూ ఇంతకు ముందు సినిమా కెమెరాల ముందు నటించలేదు. అందుకే, కెమెరాల ముందు నటనపై శిక్షణ ఇచ్చేందుకు వారికి రెండు నెలల పాటు వర్క్‌షాప్‌ను నిర్వహించారు. రెండోదశ లాక్‌డౌన్ సమయంలో ఈ సినిమా స్క్రిప్ట్ రైటింగ్, షూటింగ్ పూర్తయింది.

ఐ.ఎఫ్.ఎఫ్.ఐ.పై పత్రికా సమాచార విభాగం (పి.ఐ.బి.) ఈ రోజు నిర్వహించిన "టేబుల్-టాక్స్" కార్యక్రమంలో దర్శకుడు శేఖర్ బాపు రణ్‌ఖాంబే మాట్లాడారు. ఈ సినిమా ప్రాజెక్ట్‌లో ఎంతో సహాయపడిన ప్రముఖ మరాఠీ దర్శకుడు రవి జాదవ్‌కు తానెంతో రుణపడి ఉంటానని రణ్‌ఖాంబే అన్నారు.

పరిశుభ్రత, పారిశుద్ధ్యం అనే భావనకు సంబంధించిన వివిధ అంశాలపై ఈ సినిమాలో దృష్టిని కేంద్రీకరించినట్టు ఆయన చెప్పారు. అదే సమయంలో వీధి నివాసుల పట్ల సమాజం సచ్ఛమైన విధానం అవలంబించాల్సిన అవసరాన్ని ఈ సినిమా ప్రబోధిస్తుందన్నారు. మన సమాజంలో మహిళలు ఎన్నో కష్టాలు ఎదుర్కొంటున్నారని అయన అన్నారు. "ఉన్నతశ్రేణి సమాజంలోని మహిళలు, అలాగే మురికివాడలలోని ఆడవారూ తాము ఒకే రకమైన మనస్తత్వాలను ఎదుర్కొంటూ ఇబ్బందులు పడుతున్నారు" అని అయన వివరించారు.

ఈ చిత్రంలో ప్రధాన పాత్రలను పోషించిన మాయా పవార్, తమీనా పవార్ కూడా ఈ కార్యక్రమంలో మాట్లాడారు. ఈ చిత్రంలో నటించే అవకాశం తమకు దక్కినందుకు, ఐ.ఎఫ్.ఎఫ్.ఐ. చిత్రాల్లో ఈ సినిమా చోటు దక్కించుకున్నందుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. తాము మహారాష్ట్రకు చెందిన తమాషా జానపద కళాకారులం అయినప్పటికీ, సినిమా మాధ్యమం తమకు మరింత గుర్తింపు తెచ్చిపెట్టిందని వారు అన్నారు.

లక్షిత ప్రేక్షకులెవరో తెలుసుకోవడం సినిమా విజయానికి దోహదం: ఎ.శ్రీకర్ ప్రసాద్

న్యూఢిల్లీ, నవంబర్ 26:గోవాలో53వ 'ఇఫి'లో భాగమైన మాస్టర్ క్లాస్‌లో 'టు కట్ ఆర్ నాట్ టు కట్' పేరిట సినిమా ఎడిటింగ్‌లో సూక్ష్మ నైపుణ్యాలపై కీలకాంశాలను ప్రసిద్ధ ఎడిటర్ శ్రీకర్ ప్రసాద్ ప్రేక్షకులతో పంచుకున్నారు. ఈ సందర్భంగా లక్షిత ప్రేక్షకులెవరో తెలుసుకోవడానికిగల ప్రాముఖ్యాన్ని శ్రీ ప్రసాద్ వివరించారు. చిత్ర నిర్మాతలు.. ముఖ్యంగా యువ దర్శక-నిర్మాతలు ప్రేక్షకుల నాడిని చక్కగా పసిగట్టడం ఎంతో అవసరమని ఆయన సూచించారు. లక్షిత ప్రేక్షకులెవరో తెలుసుకోవడం సినిమా విజయానికి దోహదం చేస్తుందని తెలిపారు. ఏదైనా సినిమా ప్రేక్షకుల మెప్పుపొంది విజయం సాధించిందంటే అంతకన్నా ఆనందం మరొకటి ఉండదన్నారు.

సినిమాల్లో అతిశయోక్తుల గురించి ప్రసాద్ ప్రస్తావిస్తూ- సినిమా కథ, నటీనటులను బట్టి అతిశయోక్తుల స్థాయి మారుతూంటుందని చెప్పారు. "అగ్ర నటుల సినిమాల్లో అభిమానులను మెప్పించడం కోసం అతిశయోక్తులు చూపిస్తుంటాం.. వాటి స్థాయి మారవచ్చుగానీ, అది తప్పదు'' అన్నారు. అలాగే ''సినిమాను ఆస్వాదించడంలో అది కనుమరుగవుతుంది. దాన్ని మీరు వేరుచేసి చూడలేరు.. అయితే, అతిశయోక్తి మితిమీరి పోకుండా వాస్తవికతను తేవడం ముఖ్యం' అన్నారు. ఎడిటింగ్‌లో తన అనుభవం గురించి వివరిస్తూ- "ప్రతి అనుభవం మరొక అనుభవానికి దారితీస్తూంటుంది. ఎప్పుడేం చేయాలో, ఏం చేయకూడదో అది నేర్పుతూంటుంది. అందువల్ల ప్రతిసారీ దాన్ని పాఠం నేర్పే అనుభవంగానే భావించాలి. వదిలేయడం సులభమేగానీ, అంతిమ లక్ష్యం కోసం కృషి చేయడం, దాన్ని సాధించడం మరింత సవాలుగా ఉంటుంది" అన్నారు.

బహుళ కెమెరాలు, కోణాల్లో చిత్రీకరణ పద్ధతి, ఎడిటింగ్‌పై దాని ప్రభావం గురించి ప్రసాద్ మాట్లాడుతూ- యువ చిత్ర నిర్మాతలు కటింగ్ టేబుల్ వద్ద కూర్చునేదాకా కత్తిరింపును ఊహించలేరన్నారు. చాలామంది దర్శకులకు ఎడిటింగ్ గది అనుభవం ఉండదు. అయితే, మునుపటి రోజుల్లో తమ దర్శకత్వం మెరుగ్గా ఉండాలంటే వారికి ఈ అనుభవం తప్పనిసరి. నేటి ఎడిటింగ్ రూముల విషయానికొస్తే- ఇప్పుడు సాఫ్ట్ వేర్‌ల సహాయంతో మరింత ప్రత్యేకంగా సవరించే వీలుంది. అయితే, సరైన ఫలితం రాబట్టడం చాలా శ్రమతో కూడుకున్నదే. విరామాల (పాజ్)ల ప్రాముఖ్యాన్ని వివరిస్తూ- 'పాజ్‌లు యావద్భారత భావనే అయినప్పటికీ, సాధారణంగా దక్షిణాది చిత్రాలలో సాగదీత దృశ్యాల మధ్య కాకుండా మొత్తం కథలోనే ఉంటుంది. కాబట్టి, ఎడిటర్లు సరైన వ్యవధిని గుర్తించడం ముఖ్యం. ప్రతి పరిస్థితికీ దానికంటూ ఒక వ్యవధి ఉంటుంది. సరైన వ్యవధిని ఎంచుకుని కత్తిరించడం అవసరం. ఒక నిర్దిష్ట సన్నివేశంలో కత్తిరింపు సున్నితత్వం, దాని భారీ ప్రభావం సన్నివేశం ప్రాధాన్యాన్ని బట్టి ఉంటుంది. సన్నివేశాన్ని మరింత ప్రభావశీలం, సమర్థంగా చూపించేలా కొన్నిసార్లు సంజాయిషీ ఇచ్చే అవసరం లేకుండానే మేము దాన్ని విరామంతో సాగదీస్తాం. వాస్తవానికి సదరు సన్నివేశంలో నటులు అంత విరామం తీసుకోకపోయి ఉండవచ్చు. కానీ సన్నివేశం పండటం కోసం మేం దాన్ని పెంచుతాం. వెంటవెంటనే సంభాషణవల్ల మెదడుపై భారం పడవచ్చు. ప్రేక్షకులు ఆ సన్నివేశంలో లీనం కావాలంటే ఓ క్షణం విరామం అవసరం కావచ్చు. కాబట్టి ఆ విరామం ప్రేక్షకులు భావోద్వేగాన్ని అర్థం చేసుకోవడానికి, అనుభూతి చెందడానికి సమయమిచ్చే ఓ జోక్‌లాగా ఉండొచ్చు" అని ప్రసాద్ చెప్పారు.

శ్రీ ప్రసాద్ తన ప్రసంగం కొనసాగిస్తూ- ''ఈ అంశాలన్నీ ఎడిటింగ్ సజావుగా ఉండటంలో కీలకపాత్ర పోషిస్తాయి. ఒక నిశ్శబ్ద సన్నివేశాలు ప్రభావవంతంగా ఉండి, నేపథ్యం సంగీతంతో మిళితమై భావోద్వేగానుభూతిని పంచుకునేలా చేస్తాయి" అన్నారు. ఈ మేరకు ఒక సినిమాలో సన్నివేశానికి రెండు పార్శ్వాలను చూపుతూ మరింత సమర్థం, ప్రభావవంతంగా సన్నివేశ రూపకల్పన కోసం దర్శకులు దీర్ఘ విరామాలను ఎలా అనుమతిస్తారో శ్రీ ప్రసాద్ వివరించారు. పాటల చిత్రీకరణలో గమనంలో ఉంచుకోవాల్సిన అంశాలపై ప్రేక్షకులు అడిగిన ప్రశ్నకు ఆయన జవాబిస్తూ- "చలనచిత్ర చరిత్రలో పాటలకు సదా ప్రముఖ స్థానం ఉంటుంది. అలాగే అవి అత్యంత కనువిందుగా ఉంటాయి. ఇంతకుముందు పాటలు కథాగమనంలో ఒక భాగంగా ఉండేవి. అయితే, ఇప్పుడు కథాగమనాన్ని వివరించే ఒక సన్నివేశంలా ఉంటున్నాయి. కథాగమనం సజావుగా సాగడానికి ప్రాధాన్యం పెరిగినందువల్ల పాటల సంఖ్య క్రమంగా తగ్గిపోయింది" అని వివరించారు.

ఒక ఎడిటర్ తాను సఫలమయ్యానని ఎప్పుడు భావిస్తాడన్న మరో ప్రశ్నకు బదులిస్తూ- "ఎవరో ఒకరు వచ్చి చెప్పాల్సిందే. నేను చాలామందితో పనిచేస్తాను కాబట్టి ఎవరి అభిప్రాయాన్నైనా సహృదయంతో స్వీకరించాల్సిందే. ఇక నా పనితీరు సంతృప్తికరంగా ఉందని భావించాల్సిన వ్యక్తి చిత్ర దర్శకుడే" అని ప్రసాద్ చెప్పారు. చిత్రం ముగింపు ప్రక్రియపై ప్రశ్నకు సమాధానమిస్తూ- "పతాక సన్నివేశం (క్లైమాక్స్) కథను ముగించడంలో కీలకపాత్ర పోషిస్తుంది. చివరి సన్నివేశం బాగా లేకపోతే సినిమా మొత్తం వృథాయే. దురదృష్టవశాత్తూ భారతీయ చలనచిత్రాల్లో మనకు రెండు పతాక సన్నివేశాలుంటాయి. వాటిలో ఒకటి మధ్యన విరామం కాగా, మరొకటి చివర్లో వస్తుంది. కొన్నిసార్లు విరామ సన్నివేశం అత్యంత ఉత్కంఠ కలిగిస్తుంది. అందుకే రెండో సగంకన్నా మొదటి సగం బాగుందని ప్రేక్షకులు అంటూంటారు. ఇక క్లైమాక్స్ చివరి సన్నివేశం కాబట్టి ప్రేక్షకుల మనసులో అది ఒక ముద్ర వేస్తుంది" అని వివరించారు.

ఓటీటీల కోసం ఎడిటింగ్ పద్ధతులను వివరిస్తూ- ది సినిమా లేదా సీరియల్ అనే దానిపై ఆధారపడి ఉంటుంది. ముఖ్యంగా సినిమాతో పోలిస్తే సీరియల్ రచనా శైలిలో తేడా ఉంటుంది. ఎందుకంటే ప్రతి భాగం చివర పతాక సన్నివేశంలా రచిస్తారు. కాబట్టి, మనం అనేక విరామాలు లేదా పతాక సన్నివేశాలతో సిద్ధంగా ఉండాలి" అని శ్రీ ప్రసాద్ తెలిపారు.

రాజ్యాంగంలోని చట్టాలే ప్రజలకు రక్షణ

అమరావతి: నవంబర్ 26:కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 73వ భారత రాజ్యాంగ దినోత్సవం సంధర్భంగా శనివారం జిల్లా పోలీసు కార్యాలయం పేరడ్ మైదానంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ డి.ప్రసాద్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ జి.నాగబాబు రాజ్యాంగ రూపకర్త డా.బీ.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అడిషనల్ ఎస్పీ అడ్మిన్ డి.ప్రసాద్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ జి.నాగబాబు మాట్లాడారు? రాజ్యాంగ దినోత్సవం ప్రాధాన్యతను వివరించి, భారత రాజ్యాంగం పీఠికను చదివి వినిపించి పోలీసు అధికారులు, సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. 1949 నవంబర్ 26న రాజ్యాంగాన్ని రాజ్యాంగ సభ ఆమోదించిందన్నారు. నవంబర్ 26న రాజ్యాంగసభ రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజునే ఏటా ఈ రోజును రాజ్యాంగ దినోత్సవంగా నిర్వహిస్తున్నామన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు, విధులు, చట్టాలే ప్రజలకు రక్షణ అని, రాజ్యాంగానికి లోబడి ప్రతి ఒక్కరూ పనిచేస్తూ దేశాభివృద్ధిలో పాలుపంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ గుణశేఖర్ బాబు, ఆర్ ఐలు రమణ, సురేంద్రా రెడ్డి, రవికుమార్, శివారెడ్డి , ఆర్ ఎస్సైలు, ఏఆర్, స్పెషల్ పార్టీ పోలీసులు, డిపిఓ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

రాజ్యాంగం దినోత్సవం, 2022ను జరుపుకున్న పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ, నవంబర్ 26:భారత రాజ్యాంగాన్ని స్వీకరించిన రోజు స్మృత్యర్థం, రాజ్యాంగ వ్యవస్థాపక పితామహులందించిన సేవలను గుర్తించి, గౌరవించేందుకు భారతదేశ వ్యాప్తంగా సంవిధాన్ దివస్ (రాజ్యాంగ దినోత్సవం)ను ఉత్సాహంతో, ఉల్లాసంతో జరుపుకున్నారు.

పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి నేతృత్వంలో పార్లమెంటరీ వ్యవహారాల శాఖకు చెందిన అధికారులు, ఉద్యోగులు న్యూఢిల్లీలోని పార్లమెంట్ హౌజ్‌లో భారత రాజ్యాంగ పీఠికను చదివారు. ఈ జాతీయ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్న పార్లమెంటరీ వ్యవహారాల శాఖ రెండు డిజిటల్ పోర్టళ్ళను పునరుద్ధరించి, తాజా పరిచింది. ఒకటి రాజ్యాంగ పీఠికను ఇంగ్లీషులో చదివేందుకు, రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో ప్రస్తావించిన 22 భాషలలో చదివేందుకు మరొకటి భారత రాజ్యాంగం పై ఆన్‌లైన్ క్విజ్ కోసం ఈ తాజాపరిచిన, పునరుద్ధరించిన పోర్టళ్ళను పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ ప్రహ్లాద్ జోషీ 25.11.2022న ప్రారంభించారు.

పోలీస్ ఆధ్వర్యంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

ఖమ్మం, నవంబర్ 26: (నేటినిజం ప్రతినిధి): ప్రజాస్వామ్య చరిత్రలో కోట్లాది ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా స్వేచ్ఛ, సమానత్వ హక్కులు కల్పిస్తూ రూపుదిద్దుకున్న భారత రాజ్యాంగానికి విశిష్టమైన స్థానముందని అడిషనల్ డీసీపీ లాఅండ్‌ఆర్డర్ సుభాష్ చంద్ర బోస్ అన్నారు. భారత రాజ్యాంగం రూపుదిద్దుకుని 1949 నవంబరు 26న రాజ్యాంగ పరిషత్ ఆమోదించబడి నేటికి 73 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా హెడ్ క్వార్టర్స్ లో భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి అడిషనల్ డీసీపీ లాఅండ్‌ఆర్డర్ సుభాష్ చంద్ర బోస్, పోలీస్ అధికారులు, పోలీస్ కమిషనర్ కార్యాలయం స్టాఫ్ ఘనంగా నివాళులర్పించి అనంతరం ప్రతిజ్ఞ పాటాన్ని అందరిచే చేయించారు. ఈ సందర్భంగా పౌరులు, సమూహాలు, సంస్థల మధ్య ప్రతి వివాదం శాంతియుత మార్గాల ద్వారా పరిష్కరించబడాలనే నాగరిక సమాజం యొక్క సార్వత్రిక సూత్రంపై విశ్వాసాన్ని ధృవీకరిస్తూ, దేశం యొక్క సమగ్రత మరియు ఐక్యతకుకాపాడుతానని రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు.

కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ ప్రసన్న కుమార్, ఏవో అక్తరూనీసాబేగం, ఆర్ఐ రవి, సిఐ తుమ్మ గోపి, సాంబరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు: మంత్రి పువ్వాడ

ఖమ్మం, నవంబర్ 26: (నేటినిజం ప్రతినిధి): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ 125వ జయంతి సందర్భంగా నవంబర్ 26వ తేదీని భారత రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకోవాలని నిర్ణయించిన నేపథ్యంలో రాష్ట్ర ప్రజలకు రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అంబేద్కర్ స్ఫూర్తితో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత, గిరిజన, బడుగు, బలహీన, మైనార్టీ వర్గాల అభ్యున్నతికి బాటలు వేస్తున్నారని తెలిపారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అందించే రాజ్యాంగాన్ని రూపొందించిన అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తున్నారని తెలిపారు. ప్రజలందరికీ మరోసారి భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు.

అంబేద్కర్ విగ్రహానికి నివాళి అర్పించిన మంత్రి గంగుల

కరీంనగర్, నవంబర్ 26: భారత రాజ్యాంగ 73వ దినోత్సవం సందర్భంగా బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, నగర మేయర్ యాదగిరి సునీల్ రావు నాయకులు కరీంనగర్ లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మానేరు రివర్ ఫ్రంట్, తీగల వంతెన అప్రోచ్ పనులను పరిశీలించారు.

పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో గ్రంథాలయ చైర్మన్ పొన్నం అనిల్ గౌడ్, డిప్యూటీ మేయర్ చల్లా స్వరూప రాణి హరి శంకర్, సుడా చైర్మన్ జీవీ రామకృష్ణ రావ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేని మధు, కలెక్టర్ ఆర్వి కర్ణన్, తదితరులు పాల్గొన్నారు.

కవిత విద్యా సాంస్కృతిక సేవా సంస్థ, కడప

42-169, యన్.జి.ఓ. కాలనీ, వై.యస్.ఆర్. జిల్లా, ఆంధ్రప్రదేశ్

సెల్: 9177013845, 9849351604, 08562-253734

అలపర్తి పిచ్చయ్య చౌదరి
వ్యవస్థాపక అధ్యక్షులు

పత్రికా ప్రకటన

డాక్టర్ కవిత స్మారక జాతీయ సాహిత్య పురస్కారాలు

2022-23 సంవత్సరానికి కవిత విద్యాసాంస్కృతిక సేవాసంస్థ జాతీయ సాహిత్య పురస్కారాలకు ప్రకటిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అలపర్తి పిచ్చయ్యచౌదరి, కోశాధికారి శ్రీమతి బోయపాటి దుర్గాకుమారిగార్లు ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఈ సంవత్సరానికి - కందుకూరి నవలా పురస్కారం - ఎమ్.ఆర్. అరుణకుమారి (విత్తూరు) 'కన్నీటి చేవ్రాలు'; గురజాడ కథాపురస్కారం - భండారు విజయ (హైదరాబాద్) 'గణికే'; శ్రీశ్రీ కవితాపురస్కారం - పద్మావతి రాంభక్త (విశాఖపట్నం) కొత్తవేకువ ; జానమద్ది స

ప్రభుత్వ ఉద్యోగాలంటూ మోసం చేసిన నిందితుడి అరెస్టు

అమరావతి: నవంబర్ 26: 'పుర్రకో బుద్ధి అన్నట్లు' ఎదుటి వారి బలహీనతలను ఆసరాగా చేసుకుని మోసం చేస్తున్న ప్రబుద్ధుల సంఖ్య నానాటికి పెరిగిపోతుంది. ఆంధ్రప్రదేశ్‌లో ఓ మోసగాడు పదుల సంఖ్యలో నిరుద్యోగులనుమోసం చేసి చివరకు జైలు ఊచలు లెక్కబెట్టుతున్న వైనం వెలుగులోకి వచ్చింది.

పోలీసు శాఖలో ఉద్యోగం కావాలంటే పోలీసు డ్రెస్ వేసుకుని మోసాలు చేయడం, వైద్యశాఖలో ఉద్యోగం కావాలంటే డాక్టర్ వేసుకునే పైలన్, చేతిలో ఓ స్టెతస్కోప్ వేసుకుని దర్జాగా నిరుద్యోగులను మోసం చేశాడు. కడప జిల్లాకు చెందిన విశ్వనాథపురం గ్రామానికి చెందిన బండారు పృథ్వీ అనే యువకుడు కడప రిమ్స్ కళాశాలలో పార్ట్‌టైం ఉద్యోగం చేసి జల్సాలకు అలవాటు పడ్డాడు. సులువుగా డబ్బు సంపాదించాలనే ఆలోచనతో కొందరికి ఎంబీబీఎస్, డీజీవో చదివిన డాక్టర్‌గా, మరికొందరికి ఖాకీ యూనిఫాంతో పోలీస్ శాఖలో పనిచేస్తున్నానని చెప్పి నమ్మించాడు.

కడపతో పాటు అనంతపురం, వరంగల్, హైదరాబాద్ జిల్లాలకు చెందిన నిరుద్యోగులకు జూనియర్ అసిస్టెంట్లు, క్లర్క్, హోంగార్డు సూపర్‌వైజర్ పోస్టులను ఇప్పిస్తానని ఆశ చూపి సుమారు రూ.50 లక్షల వసూలు చేశాడు. జరిగిన మోసాన్ని తెలుసుకున్న గుంతకల్లుకు చెందిన బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేశారు. నిందితుడిని శుక్రవారం పట్టుకుని అరెస్టు చేసినట్లు గుంతకల్లు డీఎస్పీ నరసింగప్ప వెల్లడించారు. అతడి వద్ద నుంచి రూ. రెండు లక్షల నగదు, రెండు మోటార్ సైకిళ్లు, పోలీస్ యూనిఫాం, పోలీస్ ఐడీ కార్డులను స్వాధీనం చేసుకున్నామని వివరించారు.

సూర్యప్రభ వాహనంపై సూర్యనారాయణ స్వామి అలంకారంలో పద్మావతి

అమరావతి: నవంబర్ 26: తిరుచానూరు పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో శనివారం ఉదయం అమ్మవారు సూర్యనారాయణ స్వామి అలంకారంలో సూర్యప్రభ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మాడ వీధుల్లో చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

అశ్వాలు, వృషభాలు, గజాలు ముందు కదులుతుండగా మంగళ వాయిద్యాలు, భక్తుల కోలాటాల నడుమ అమ్మవారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో భక్తులకు అభయమిచ్చారు. ఉదయం 8 నుంచి 10 గంటల వరకు వాహనసేవ కొనసాగింది. అడుగడుగునా భక్తులు కర్పూర హారతులు సమర్పించి అమ్మవారిని సేవించుకున్నారు.

లక్ష్మీ సమేతుడైన శ్రీమన్నారాయణుడు సూర్యమండలాంతర్గతుడై వెలుగొందుతున్నాడని ఉపనిషత్తులు పేర్కొంటున్నాయి. సూర్యభగవానుని కిరణస్పర్శతో పద్మాలు వికసిస్తాయి. అలాంటి పద్మాలే లక్ష్మికి నివాసస్థానాలు. సూర్యప్రభ వాహనంలో అమ్మవారి దర్శనం ఆరోగ్యం, ఐశ్వర్యం, సత్సంతానం, సుజ్ఞానం మొదలైన ఫలాలను పరిపూర్ణంగా ప్రసాదిస్తుందని భక్తుల విశ్వాసం.

వాహనసేవల్లో పెద్ద జీయర్‌స్వామి, చిన్న జీయర్‌స్వామి, చంద్రగిరి ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, బోర్డు సభ్యులు పోకల అశోక్ కుమార్ రాములు, జేఈఓ వీర బ్రహ్మం దంపతులు పాల్గొన్నారు.

సీఈవో అదార్ పూనావాలాగా నమ్మించి.. సీరం ఇన్‌స్టిట్యూట్ నుంచి కోటికిపైగా లూటీ

ముంబై, నవంబర్ 26: ప్రముఖ వ్యాక్సిన్ల తయారీ సంస్థ సీరం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా (ఎస్ఐఐ) సీఈవో అదార్ పూనావాలాగా నమ్మించిన మోసగాళ్లు ఆ సంస్థ నుంచి కోటికిపైగా లూటీ చేశారు. మహారాష్ట్రలోని పూణేలో ఈ సంఘటన జరిగింది. ఎస్ఐఐ డైరెక్టర్లలో ఒకరైన సతీష్ దేశ్‌పాండే వాట్సాప్‌కు సెప్టెంబర్‌లో ఒక మేసేజ్ వచ్చింది. అదార్ పూనావాలాగా నమ్మించిన ఒక వ్యక్తి పలు బ్యాంకు ఖాతాలకు డబ్బులు బదిలీ చేయాలని ఆ మెసేజ్‌లో పేర్కొన్నాడు. అయితే ఆ వాట్సాప్ మెసేజ్ అదార్ నుంచి వచ్చినట్లుగా డెరెక్టర్ సతీష్ భావించారు. దీంతో ఆ మేజేస్‌లో పేర్కొన్న 8 బ్యాంకు ఖాతాలకు రూ.1.01 కోట్లను ట్రాన్స్‌ఫర్ చేశారు.

కాగా, మోసం జరిగినట్లు ఆ సంస్థ వెంటనే గ్రహించింది. దీంతో చీటింగ్ చేసి కోటికిపైగా దోచుకున్న వ్యవహారంపై పూణే పోలీసులకు ఫిర్యాదు చేసింది. సైబర్ క్రైమ్ పోలీసులు వెంటనే స్పందించారు. డబ్బులు బదిలీ అయిన ఎనిమిది బ్యాంకు ఖాతాలతోపాటు వాటి నుంచి మనీ ట్రాన్స్‌ఫర్ అయిన మరో 40 బ్యాంకు ఖాతాలను కూడా స్తంభింపజేశారు.

మరోవైపు ఈ స్కామ్‌కు సంబంధించి దేశ వ్యాప్తంగా పలు ప్రాంతాలకు చెందిన ఏడుగురు నిందితులను ఇప్పటి వరకు అరెస్ట్ చేసినట్లు జోన్ 2 డీసీపీ స్మార్తనా పాటిల్ తెలిపారు. అయితే ప్రధాన నిందితుడు పరారీలో ఉన్నట్లు చెప్పారు. ఆయా బ్యాంకు ఖాతాల్లో ఉన్న రూ.13 లక్షలను కూడా ఫ్రీజ్ చేసినట్లు వెల్లడించారు.

పరామర్శలు - ఆశీర్వాదాలు - ఆర్థికసాయాలు

- ఖమ్మం, పాలేరు, వైరా నియోజకవర్గాల్లో పొంగులేటి పర్యటన
- క్యాంప్ కార్యాలయంలో పలు దేవాలయాలకు విరాళాలు అందజేత
- నోటి ద్వారా పెన్సిల్ తో పొంగులేటి చిత్రపటాన్ని గీసిన వికలాంగ యువతికి అభినందన

ఖమ్మం, నవంబర్ 26: (నేటినిజం ప్రతినిధి): తెరాస రాష్ట్రనాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం, పాలేరు, వైరా నియోజకవర్గాల్లో శనివారం పర్యటించారు. తొలుత క్యాంపు కార్యాలయంలో వివిధ సమస్యలతో బాధలుపడుతున్న పలువురు బాధితులకు ఆర్థికసాయాన్ని అందజేశారు. రెండు జిల్లాల్లోని పలు మండలాలకు చెందిన గ్రామాలలో నూతనంగా నిర్మిస్తున్న పలు దేవాలయాలకు ఆయా మండల నాయకుల చేతుల మీదుగా విరాళాలను అందజేశారు. ఉన్నత చదువులు చదువుకోవడానికి ఆర్థిక ఇబ్బందులు పడుతున్న పలువురు పేదవిద్యార్థులకు ఆర్థికసాయం అందించారు. అదేవిధంగా రెండు చేతులు లేకపోయినా తన నైపుణ్యంతో పొంగులేటి దంపతుల చిత్రాన్ని నోటి ద్వారా పెన్సిల్ తో గీసి కానుకగా అందజేసిన శ్రీకాకుళం జిల్లా రేగిడి మండలం ఆముదాలవలస గ్రామానికి చెందిన యువతి స్వప్నికను ప్రత్యేకంగా అభినందించారు. కబడ్డీ పోటీల సందర్భంగా ప్రత్యేకంగా రూపొందించిన టీషార్టను పొంగులేటి ఆవిష్కరించారు. అనంతరం ఖమ్మం నగరంలోని ముస్తాఫానగర్, శుక్రవారపుపేట, వీడియోస్ కాలనీ, ఎన్టీఆర్ మార్గ్ ప్రాంతాల్లోని పలువురు బాధితులను పరామర్శించారు. ఖమ్మం రూరల్ మండలంలోని ముత్తగూడెం, సత్యనారాయణపురంలో జరిగిన పలు శుభ, అశుభ కార్యాక్రమాల్లో పాల్గొన్నారు. కొణిజర్ల మండలంలోని అమ్మపాలెంలో వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ ఛైర్మన్ కోనూరి శ్రీనివాసరావు మేనత్త కుమారుడు దశదిన కర్మకు హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో పొంగులేటి వెంట రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ పిడమర్తి రవి, తెరాస రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, డీసీసీబీ మాజీ ఛైర్మన్ ముమ్మా విజయబాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, కొణిజర్ల ఎంపీపీ గోసు మధు, కార్పొరేటర్లు దొడ్డా నగేష్, మలీదు జగన్, మైనారిటీ నాయకులు షేక్ ఇమామ్, మియాభాయ్, చల్లా రామకృష్ణరెడ్డి, ఒంటికొమ్ము శ్రీనివాసరెడ్డి, చింతమళ్ల గురుమూర్తి, కొదాలి గోవిందరావు, ఉమ్మినేని కృష్ణ, గుడిపూడి రజనీకాంత్, మొగిలిచర్ల సైదులు, డాక్టర్ కొలిశెట్టి నరేష్, అజ్మీరా అశోక్ నాయక్, మద్ది కిశోర్ రెడ్డి, జాన్ రెడ్డి, మెండె వెంకటేష్ యాదవ్, పాల నాగేశ్వరరావు, పండిట్, శేఖర్ యాదవ్, ఎయిర్టెల్ నరసింహారావు, కానుగుల రాధాకృష్ణ, కాంపాటి రమేష్, తిరుమలరెడ్డి, గౌస్, చిలుకోటి శ్రీను, గని, రెహమాన్ భాయ్ తదితరులు ఉన్నారు.

నెహ్రూ యువకేంద్ర ఆధ్వర్యంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

ఖమ్మం, నవంబర్ 26: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం నగరంలోని స్థానిక గీతాంజలి డిగ్రీ కళాశాల వేదికగా నెహ్రూ యువకేంద్ర అధ్వర్యంలో తెలంగాణ గ్రాడ్యుయేట్స్ యూత్ అసోసియేషన్ రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ శాసనసభ్యురాలు డా. బానోత్ చంద్రావతి, జిల్లా ఉపాధి కల్పన అధికారి శ్రీరామ్, నెహ్రూ యువ కేంద్ర అకౌంటింగ్ ఆఫీసర్ భానుచందర్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ శాసన సభ్యురాలు బానోత్ చంద్రావతి జ్యోతి ప్రజ్వల చేసి భారత సంవిధాన పత్రం చదివి వినిపించారు. చంద్రావతి మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తి తో విద్యార్థులు ముందుకు వెళ్ళాలని, రాజ్యాంగం ఆమోదం తెలిపిన రోజును సంవిదాన్ దివాస్ గా దేశ ప్రజలు ఘనంగా వేడుకలు జరుపుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు చదువుల్లో, క్రీడల్లో రాణించాలని దేశ ప్రగతిని ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఉపాధి కల్పనా అధికారి శ్రీరామ్ మాట్లాడుతూ రాజ్యాంగం మనకు కల్పించిన హక్కు ఓటు హక్కు అని నూతన ఓటరుగా నమోదు కావడం మన బాధ్యత అని ఓటు యొక్క ప్రాముఖ్యతను రాజ్యాంగం గురించి విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం భారతదేశ రాజ్యాంగం గురించి కాంపిటీటివ్ ఎగ్జామ్ సీనియర్ ఫ్యాకల్టీ రాకేశ్ సెమినార్ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర అకౌంటెంట్ భాను చందర్, డిగ్రీ కళాశాల డైరెక్టర్ లక్ష్మి నరసింహ, ప్రిన్సిపాల్ తిరుమల రెడ్డి, మాటేటి కిరణ్, తెలంగాణ గ్రాడ్యుయేట్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు కోడిరెక్క ఉమా శంకర్, ఎన్.ఎస్.ఎస్ పి ఓ కల్పన అధ్యాపకులు విద్యార్థులు ఎన్వైకే వాలంటీర్ నాగచారి, మోహన్ కృష్ణ, షారుక్, ఉష, మనస్విని, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలి : మంత్రి ఎర్రబెల్లి

వరంగల్,నవంబర్ 26: టీఆర్ఎస్‌కు చెందిన ప్రజాప్రతినిధులు, బాధ్యులు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సూచించారు. పాలకుర్తి నియోజకవర్గంలోని ఆరు మండలాల పార్టీ బాధ్యులు, యువ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా, కార్మిక, రైతు సోషల్ మీడియా నాయకులతో సమావేశం నిర్వహించారు.

బూత్ కమిటీలను బలోపేతం చేయడంలో భాగంగా 150 మందికి ముగ్గురు ఇన్‌చార్జిలను నియమించాలని అందులో ఒకరు పార్టీ కార్యకర్త, మరొకరు మహిళ ఇంకొకరు యువత విభాగం నుంచి ఉండాలని వెల్లడించారు. డిసెంబర్ 5వ తేదీ నాటికి ఈ బూత్ కమిటీల బాధ్యులను నియమించాలన్నారు. ఈ సందర్భంగా మండలాల వారీగా బూత్ కమిటీ కోఆర్డినేటర్లను నియమించారు. బూత్ కమిటీలలో సర్పంచ్, ఎంపీటీసీ, గ్రామ కమిటీని చేర్చ వద్దని పేర్కొన్నారు.

సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీలను కమిటీల్లో వేయాలన్నారు. ప్రతి గ్రామానికి, ఇంటింటికీ వ్యక్తిగతంగా అందిన ప్రభుత్వ పథకాల జాబితా గ్రామ బాధ్యుల వద్ద ఉండాలని, అవసరం అయితే కర పత్రాలు ముద్రించి, పంపిణీ చేయాలన్నారు. త్వరలో ఎంపీటీసీల పరిధిలో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించుకుంటామన్నారు. డబుల్ బెడ్ రూం ఇండ్లు,రైతు బంధు, దళిత బంధు, పెన్షన్ల వంటి పెండింగ్ జాబితాలు రూపొందించి, అర్హులకు వచ్చే విధంగా సమన్వయం చేయాలన్నారు.

యువత నైతిక భాధ్యతగా తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలి

మెదక్, నవంబర్ 26: నేటినిజం ప్రతినిధి):ఓటు హక్కు ఎంతో విలువైనదని 18 ఏళ్ళు నిండిన ప్రతి యువత నైతిక భాధ్యతగా తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్ .హరీష్ అన్నారు. ప్రత్యేక ఓటర్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా శనివారం కౌడిపల్లిలో నాలుగు పోలింగ్ బూతులను అదనపు కలెక్టర్ రమేష్ తో కలిసి సందర్శించి ఓటరు జాబితా, ఓటరు నమోదు, సవరణల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 18 ఏళ్ళు నిండిన ఏ ఒక్కరు మిగిలిపోకుండా ఓటరుగా నమోదు చేయాలని కౌడిపల్లి తహశీల్దార్ కు, బూతు స్థాయి అధికారులకు సూచించారు. ఓటరు నమోదుకు సంబంధిని ఫారం-6, చనిపోయిన వారిని తొలగించుటకు ఫారం-7, ఆధార్ లింక్ కు ఫారం -6ఆ, చిరునామా మార్పుకు ఫారం-8 వంటివి అన్ని సిద్ధంగా ఉంచుకొని ఆదివారం, తిరిగి డిసెంబర్ 3,4 తేదీలలో నిర్వహించే ప్రత్యేక డ్రైవ్ లో ఉదయం 10 నుండి సాయంత్రం 5 వరకు బూతు స్థాయిలో అందుబాటులో ఉండి ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలకే పరిమితం కాకుండా 576 పోలింగ్ బూత్ స్థాయి బి.ఎల్.ఓ. లు ఇంటింటికి తిరిగి జనవరి 1, 2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు, ట్రాన్స్ జెండర్లు, దివ్యాంగులను గుర్తించి గరుడ యాప్ లేదా ఫారం-6 ద్వారా చక్కటి టీమ్ వర్క్ తో ప్రణాళికాబద్ధంగా ఓటరు నమోదు ప్రక్రియ చేపట్టి వంద శాతం లక్ష్యాన్ని సాధించాలన్నారు. అదేవిధంగా నిలబజూ పోర్టల్ ద్వారా, ఓటర్ హెల్ప్ లైన్ ఆప్, ఓటర్ పోర్టల్ ద్వారా ఆన్ లైన్ లో కూడా ఓటరుగా ఏడాదిలో నాలుగు పర్యాయాలు అనగా జనవరి 1, ఏప్రిల్ 1, జులై 1, అక్టోబర్ 1 నమోదు చేసుకోవచ్చని, యువతకు అవగాహన కలిగించాలన్నారు. డిసెంబర్ 8 వరకు ఓటరు నమోదు, జాబితాలో మార్పులు, చేర్పులు , సవరణలు చేసుకోవచ్చని, జనవరి 5, 2023 న ఓటరు తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఓటర్ల ముసాయిదా ప్రకారం జిల్లాలోని మెదక్ నియోజక వర్గంలో 2,01,358 మంది ఓటర్లు, నరసాపూర్ నియోజక వర్గంలో 2,05,271 మంది ఓటర్లు ఉన్నారని కలెక్టర్ హరీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి తహశీల్దార్ కమాలాద్రి, బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు

- డాక్టర్.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 26: (నేటినిజం ప్రతినిధి): 73 భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్ 10 వార్డు కౌన్సిలర్ సిరిగిరి చందు ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలోని గుడి ముందర గల అంబేద్కర్ విగ్రహానికి మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్లు, నాయకులు పూలమాల వేసిన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మనోహర్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ అని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంతోమంది మేధావులు కష్టపడి రాజ్యాంగాన్ని రూపొందించారని ప్రజాస్వామ్య దేశమైన భారతదేశానికి రాజ్యాంగాన్ని రూపొందించేందుకు రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు పట్టిందని దేశ ప్రజలు ఇంత స్వేచ్ఛగా జీవించగలుగుతున్నారంటే అది రాజ్యాంగం అందరికీ కల్పించిన హక్కు అని ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని గౌరవించాలని రాజ్యాంగంలోని హక్కులు బాధ్యతలు చట్టాలు ప్రజలు తెలుసుకోవాలని పిల్లల చేత తల్లిదండ్రులు తప్పకుండా భారత రాజ్యాంగ పుస్తకాన్ని చదివించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ నూతనంగా నిర్మిస్తున్న సచివాలయానికి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు పెట్టి వారిని గౌరవించడం జరిగిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఏశవాణి తిరుపతి, టిఆర్ఎస్ పార్టీ పట్టణ, రూరల్ అధ్యక్షులు పుల్కం రాజు గోస్కుల రవి, కౌన్సిలర్లు యాచమినేని శ్రీనివాసరావు, నరాల శేఖర్, కోఆప్షన్ సభ్యులు నీ రెడ్డి సువర్ణ మల్లేశం, సర్వర్ బాబునే , ఏఎంసి డైరెక్టర్ పల్లపు లక్ష్మణ్ టిఆర్ఎస్ నాయకులు రాము, రోమాల ప్రవీణ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు

మనకు కల్పించిన హక్కులు, బాధ్యతలు తెలుసుకోవాలి

మెదక్, నవంబర్ 26: నేటినిజం ప్రతినిధి):భారత రాజ్యాంగం భగవద్గీత లాంటిదని ప్రతి ఒక్కరు చదివి రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులు, బాధ్యతలు తెలుసుకోవాలని అదనపు కలెక్టర్ రమేష్ అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా శనివారం కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భారత దేశాన్ని సార్వభౌమ సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా నెలకొల్పుటకు పునరంకితమవుతామని అధికారులు సిబ్బందితో భారత సంవిధాన ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ స్వాతంత్రానికి పూర్వం వివిధ రాజుల కాలంలో ఒక్కో చట్టం ఉండేదని, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ప్రతి పౌరుడికి న్యాయం జరగాలని, అందరికి ఆమోద యోగ్యంగా రాజ్యాంగం లిఖించుకోవాలని కమిటీ ఏర్పాటు చేసి, అంబేద్కర్ నేతృత్వంలో ఆరుగురు సభ్యులు ఎంతో శ్రమించి 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులలో అతిపెద్ద రాజ్యాంగాన్ని రచించారని అన్నారు. దేశంలో ఉన్న విభిన్న జాతులు, మతాలు, జీవన విధానం, జీవనశైలి ని దృష్టిలో పెట్టుకొని అందరికి సమన్యాయం చేయాలని ఉద్దేశ్యంతో రాజ్యాంగాన్ని రచించారన్నారు. రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడు సమాజంలో జీవించడానికి సమాన హక్కులు, భాధ్యతలు కల్పించిందని, నేడు వ్యవస్థ కూడా రాజ్యాంగానికి లోబడి నడుస్తున్నదని, ప్రతి సమస్యకు జవాబు దొరుకుతుందని, కాబట్టి ప్రతి ఒక్కరు రాజ్యాంగాని చదివి ఆకళింపు చేసుకోవాలని కోరారు. బలమైన దేశంగా ఉండడానికి కారణం మన రాజ్యాంగమేనని, రాజ్యాంగం దేశానికి రక్షణ కవచంలా పనిచేస్తున్నదని అన్నారు. మనమందరం సంతోషంగా జీవిస్తున్నామంటే రాజ్యాంగం చలవే అని, అందరిని సంతృప్తి పరుస్తూ రచించిన రాజ్యాంగం మహామేధావి అంబేద్కర్ ను ఈ సందర్భంగా స్మరించుకుంటూ పునరంకితమవ్వాలని, భావితరాలకు మెరుగైన సమాజం అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్ డిఓ శ్రీనివాస్, డీఎస్ ఓ శ్రీనివాస్, జిల్లా యువజన క్రీడల అధికారి నాగరాజ్, మత్స్య శాఖ ఎడి రజిని, కలెక్టరేట్ ఏ.ఓ. యూనుస్, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డీజిల్ అయిపోవడంతో ఆగిన అంబులెన్స్.. సకాలంలో చికిత్స అందక రోగి మృతి

జైపూర్, నవంబర్ 26: డీజిల్ అయిపోవడంతో అంబులెన్స్ ఆగిపోయింది. దీంతో సకాలంలో చికిత్స అందక ఒక రోగి మరణించాడు. రాజస్థాన్‌లోని బాన్సువాడా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. 40 ఏళ్ల తేజ అనే వ్యక్తి దానాపూర్ గ్రామంలో ఉంటున్న కుమార్తె, అల్లుడు ఇంటికి వచ్చాడు. అతడు మూడు నెలలుగా అక్కడ ఉంటున్నాడు. అయితే గురువారం పొలంలో అపస్మారక స్థితిలో పడిపోయాడు. కంగారుపడిన కుమార్తె, అల్లుడు వెంటనే ప్రభుత్వ అంబులెన్స్‌కు ఫోన్ చేశారు. అంబులెన్స్ రావడంతో బాన్సువాడా జిల్లా ఆసుపత్రికి అందులో తీసుకెళ్తున్నారు.

అయితే బాన్సువాడకు సుమారు పది కిలోమీటర్ల దూరంలోని రత్లాం రోడ్ టోల్ ప్లాజా సమీపంలో ఆ అంబులెన్స్ ఆగిపోయింది. ఏం అయ్యిందని రోగి బంధువులు డ్రైవర్‌ను అడగ్గా అంబులెన్స్‌లో డీజిల్ అయిపోయిందని చెప్పాడు. చేసేదేమీ లేక రోగి కుమార్తె, అల్లుడు కలిసి ఆ అంబులెన్స్‌ను సుమారు కిలోమీటరు దూరం వరకు తోశారు. ఇంతలో ఆ కుటుంబానికి చెందిన ఒక వ్యక్తి రూ.500 విలువైన డీజిల్ కొని అంబులెన్స్ వద్దకు చేరుకున్నాడు. అంబులెన్స్‌లో డీజిల్ పోసినప్పటికీ అది ముందుకు కదలలేదు.

మరోవైపు మరో అంబులెన్స్ కోసం ఫోన్ చేశారు. అది వచ్చి ఆ రోగిని అందులో తీసుకెళ్లే సరికి గంటకుపైగా సమయం గడిచింది. ప్రభుత్వ ఆసుపత్రికి చేరిన రోగిని పరిశీలించిన వైద్యులు అతడు చనిపోయినట్లు చెప్పారు. దీంతో రాజస్థాన్‌లో వైద్య సౌకర్యాల దుస్థితిపై విమర్శలు వెల్లువెత్తాయి.

క్రీడ ప్రాంగణాన్ని పరిశీలించిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగు మనోహర్ రెడ్డి

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 26: (నేటినిజం ప్రతినిధి): స్వాతంత్ర్య సమర యోధులు,స్వర్గీయ "చెన్నమనేని రాజేశ్వరరావు శతజయంతి సందర్భంగా వేములవాడ పట్టణంలోని జూనియర్ కాలేజీ గ్రౌండ్లో నవంబర్ 27 వ తేదీ నుండి 30 వ తేదీ వరకు జరిగే 7వ రాష్ట్రస్థాయి సీనియర్ వాలీబాల్ టోర్నమెంట్ పనులను, క్రీడా ప్రాంగణాన్ని శనివారం టోర్నమెంట్ ఆర్గనైజర్ చెన్నమనేని శ్రీ కుమార్ తో కలిసి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పరిశీలించారు.

ఆయన వెంట. జెడ్పీటీసీ ఏశ వాణి- తిరుపతి,రుద్రనీగి ఎంపీపీ గంగం స్వరూప- మహేష్, పార్టీ రూరల్ మండల అధ్యక్షులు గోస్కుల రవి,అర్బన్ మండల అధ్యక్షులు ఊరడి ప్రవీణ్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డం హన్మాండ్లు,కౌన్సిలర్లు నరాల శేఖర్, నీలం కల్యాణి శేఖర్,సిరిగిరి చందు, గూడూరి మధు,సర్పంచు తిరుపతి ,యామ తిరుపతి ఉప సర్పంచ్ దశరథ రెడ్డి,ఏఎంసి డైరెక్టర్లు పీర్ మహమ్మద్, దేవరాజు,కో-ఆప్షన్ మెంబర్లు,మల్లేశం నాయకులు కొక్కుల బాలకృష్ణ, రాము,ప్రవీణ్,వేణు, తదితరులు పాల్గొన్నారు.

గొత్తికోయలను బహిష్కరిస్తూ బెండాలపాడు ఏకగ్రీవ తీర్మానం

ఖమ్మం, నవంబర్ 26: గొత్తికోయలను బహిష్కరిస్తూ బెండాలపాడు గ్రామసభ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాసరావు హత్యను గ్రామసభ ఖండించింది.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని ఎర్రబోడు నుంచి గుత్తి కోయలను బహిష్కరిస్తూ గ్రామసభ తీర్మానం చేసి, గుత్తి కోయలను స్వరాష్ట్రమైన ఛత్తీస్‌గఢ్‌కు పంపాలంటూ నిర్ణయించింది.

గంజాయి, నాటుసారా సేవిస్తూ నిత్యం మారణాయుధాలు ధరించి గుత్తికోయలు విచక్షణ కోల్పోతున్నారని తీర్మానంలో సభ పేర్కొన్నది. గుత్తి కోయల ప్రవర్తనతో తమకు ప్రాణహాని పొంచి ఉందని తీర్మానంలో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు వారిని ఛత్తీస్‌గఢ్‌కు తరలించాల్సిందేనని సభ తీర్మానించింది.

నెక్సస్ హైదరాబాద్ మాల్లో బ్లాక్ ఫ్రైడే సెలబ్రేషన్స్

హైదరాబాద్, నవంబర్ 26: నగరంలోని హాటెస్ట్ షాపింగ్ హబ్‌లలో ఒకటైన నెక్సస్ హైదరాబాద్ మాల్ తన బ్లాక్ ఫ్రైడే సెలబ్రేషన్‌లో 25కి పైగా బ్రాండ్‌లను ప్రదర్శించడానికి సిద్ధంగా ఉంది. మూడు రోజుల పాటు జరిగే ఈ షాపింగ్ మహోత్సవం నవంబర్ 25వ తేదీన ప్రారంభమై 27న ముగుస్తుంది. అనేక బ్రాండ్‌లు తమ బ్రాండ్ పోర్ట్‌ఫోలియోలలో భారీ తగ్గింపులను అందించడం ద్వారా బ్లాక్ ఫ్రైడే వేడుకల్లో పాల్గొంటున్నాయి. జాతీయ, అంతర్జాతీయ ఫ్యాషన్ బ్రాండ్‌లు ఎంపిక చేసిన ఉత్పత్తులపై 70 శాతం వరకు తగ్గింపులను అందిస్తాయి. అయితే, ప్రముఖ బ్యూటీ బ్రాండ్‌లు లాభదాయకమైన 'బై 2 గెట్ 1' ఆఫర్‌లను కూడా ప్రదర్శించనున్నాయి.

నగరంలోని షాపుహోలిక్‌లు, మీ తేదీలను బ్లాక్ చేసి, నెక్సస్ మాల్ హైదరాబాద్‌కు వెళ్లండి, ఎందుకంటే మీరు 'డ్రాప్ అయ్యే వరకు షాపింగ్ చేయడానికి' ఇది నిజమైన సమయం. ఇక ఆలస్యం ఎందుకు, ఇప్పుడే బయలుదేరండి, మీకు కావాల్సినవి డిస్కౌంట్ ధరల్లో ఎంచక్కా కొనుక్కోవచ్చు. భారీగా డబ్బును ఆదా చేసుకోవచ్చు.

వ్యవసాయం సుస్థిరం కావాలంటే.. నాణ్యమైన విత్తనమే ప్రధానం : జాతీయ సదస్సులో నిరంజన్‌రెడ్డి

హైదరాబాద్, నవంబర్ 26: వ్యవసాయం సుస్థిరం కావాలంటే నాణ్యమైన విత్తనమే ప్రధానమని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. నగరంలోని నోవాటెల్‌లో తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ విత్తన సదస్సులో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయంపై ప్రభుత్వాల దృక్పథం మారాలని, ప్రపంచానికి అవసరమైన ఆహారం రావాల్సింది వ్యవసాయం నుంచేనని స్పష్టం చేశారు.

వివిధ వంట రకాలను విస్తరించేందుకు పరిశోధనలు ముఖ్యమని, దేశంలో దాదాపు 71 వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, అనేక ప్రైవేటు పరిశోధనా ఉన్నాయన్నారు. ప్రస్తుతం వాటిలో పరిశోధనలు జరుగుతున్నా.. అవి మరింత సమన్వయంతో జరగాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. విత్తన పరిశోధన ప్రైవేటు రంగంలో ఎక్కువగా ఉన్నదని, ఆహారానికి ప్రత్యామ్నాయం లేదు కనుక ప్రపంచ జనాభాకు అవసరమైన ఆహారం అందించడం ప్రథమ కర్తవ్యమన్నారు. దీంతో పాటు నాణ్యమైన పోషకాహారంపై దృష్టి పెట్టాలన్నారు.

2015లో జరిగిన ఐక్యరాజ్య సమితి జెనీవా సదస్సు 17 అంశాలను ప్రపంచం ముందు ఉంచి, వాటిపై దృష్టి పెట్టాలని సూచించిందని గుర్తు చేశారు.

నాణ్యమైన ఆహారం అందించాలంటే నాణ్యమైన విత్తనాన్ని ఉత్పత్తి చేయడం ముందున్న ప్రధాన విధి అని, ప్రపంచంలో భారతదేశం నాణ్యమైన విత్తన ఉత్పత్తుదారుల్లో ముందున్నదన్నారు. ఇందులో తెలంగాణ మరింత ముందంజలో ఉందని చెప్పారు. కరోనా విపత్తు సమయంలో విత్తన ఉత్పత్తి రంగం, పరిశ్రమ ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను దేశమంతటా అనుసరించడం రాష్ట్రానికే గర్వకారణమన్నారు.

విత్తనరంగానికి ప్రోత్సహించే విధంగా తెలంగాణ నిర్ణయాలు ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర ఏర్పడే నాటికే నకిలీ విత్తనాల సమస్య సవాల్‌గా ఉండేదని, దీన్ని అరికట్టేందుకు సీఎం కేసీఆర్ తొలిసారిగా పీడీ యాక్ట్‌ను ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. నకిలీ విత్తన విక్రేతలపై పీడీ యాక్ట్ అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని స్పష్టం చేశారు. విత్తన పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కేంద్రంపై ఒత్తిడి తెస్తామన్నారు. రాబోయే తరాలకు విత్తన పరిశ్రమ ఉత్తమ ఫలితాలు అందాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.

కార్యక్రమంలో కేంద్ర వ్యవసాయ శాఖ మాజీ కార్యదర్శి ఎన్‌కే పట్నాయక్, రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్ రెడ్డి, వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌బాబు, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, ఐకార్ సీడ్స్ డీజీ డాక్టర్ డీకే యాదవ, తెలంగాణ సీడ్స్ ఎండీ కేశవులు, ఎస్ఎస్ఏఐ ప్రెసిడెంట్ ప్రభాకర్ రావు, ఇస్టా వైస్ ప్రెసిడెంట్ ఎర్నెస్ట్ అల్లెన్, జీఎఫ్ఏ జనరల్ ఏజెంట్ ఆఫ్ బెలట్రెల్ కో ఆపరేషన్ ప్రోగ్రామ్ ఆఫ్ బీఎంఈఎల్ ఉల్రెక్ మిల్లర్, ఎస్ఎస్ఐఐ వైస్ ప్రెసిడెంట్ పరేశ్ వర్మ, కేంద్ర ప్రభుత్వ క్వాలిటీ కంట్రోల్ డిప్యూటీ కమిషనర్ దిలీప్ కుమార్ శ్రీవాస్తవ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ అభ్యర్థుల శిక్షణ శిబిరంను సందర్శించిన జూనియర్ సివిల్ జడ్జి శ్రీ ప్రతీక్ సిహాగ్

-శిక్షణ శిబిరంకు 150 మంది అభ్యర్థులు హాజరు .

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 26: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణం సాయి రక్షా రెస్టారెంట్ పక్కన పోలీస్ ఉద్యోగాల కోసం అభ్యర్థుల కు గ్రౌండ్ నందు ఉచితంగా ఫిజికల్ శిక్షణ ఇవ్వబడుతుంది. ప్రస్తుతం 150 మంది అభ్యర్థులు పోలీస్ ఉద్యోగాల కోసం కఠోర శిక్షణ పొందుచున్నారు. ఈ శిక్షణ ను వేములవాడ సబ్ డివిజన్ యువతీ యువకులు సద్వినియోగం చేసుకుంటున్నారు. ఇట్టి శిక్షణ శిబిరం ను సందర్శించి వేములవాడ జూనియర్ సివిల్ జడ్జి శ్రీ ప్రతీక్ సిహాగ్ అభ్యర్థుల తో మాట్లాడారు ఈవెంట్స్ గురించి ఎగ్జామ్స్ గురించి పలు సూచనలు చేశారు, ఆత్మవిశ్వాసం కలిగి ఉండాలి అని అనవసర విషయాలు వదిలి పెట్టి ఉద్యోగం సాధించేవరకు శ్రమించాలి అని అభ్యర్థులు సూచనలు చేశారు. ఈ శిక్షణ లో పురుషుల కు 1600 మీటర్లు, మహిళ లకు 800 మీటర్లు, లాంగ్ జంప్ షాట్ పుట్ నందు అభ్యర్థులు సమర్థం ను పర్యవేక్షించారు యువతీ యువకుల తో కలిసి ఈవెంట్స్ లో పాల్గొన్నారు. అనంతరం ఈ శిబిరం ను కొనసాగిస్తున్న కానిస్టేబుల్ రాజశేఖర్ ని ప్రత్యేకంగా అభినందించారు. యువ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాల ను అభినందించారు, భవిష్యత్తు లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని యువత కు ఆదర్శం గా ఉండాలి అని అన్నారు. అనంతరం శిక్షణ అభ్యర్థుల కు పండ్లు కోడి గుడ్లు అందజేశారు. ఈ కార్యక్రమం లో వేములవాడ డిఎస్పి నాగేంద్ర చారి, టౌన్ ఇన్స్పెక్టర్ వెంకటేష్, రూరల్ ఎస్సై నాగరాజు,రామ్ రెడ్డి పోలీస్ సిబ్బంది కమలేష్, మునిందర్, కుమార్, సురేష్,ప్రభాకర్,హైదర్ మరియు శిక్షణ అభ్యర్థులు పాల్గొన్నారు.

అల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి ప్రతిష్టాత్మక బెస్ట్ అడ్మినిస్ట్రేటర్ ఆఫ్ ది ఇయర్ 2022

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 26: (నేటినిజం ప్రతినిధి): విద్యార్థులకు ప్రాథమిక దశనుండే నైతిక విలువలతో కూడిన విద్యను అత్యుత్తమంగా మరియు సమగ్రంగా అందించాల్సిన అవసరం ఎంతగానో ఉందని మరియు సమాజాభివృద్ధికి బాటలు వేసి ఆదర్శంగా నిలవాలని అందుకు గాను ప్రతిఒక్కరు విద్యారంగ అభివృద్ధికై ప్రశంసనీయమైన చేయూతనిచ్చి ఉన్నత స్థితికి ఎదగాలని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా? వి. నరేందర్ రెడ్డి గారు వారికి ప్రముఖ సేవ సంస్థ అయిన తెలంగాణ ఇన్స్పిరేషన్ టెక్నాలజి అసోసియేషన్ వారు ప్రదానం చేసినటువంటి "బెస్ట్ అడ్మినిస్ట్రేటర్ ఆఫ్ ది ఇయర్ 2022" పొందడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ హైద్రాబాద్ నుండి న్యూస్టూడే వారికి ఫోన్ ద్వారా సమాచారం అందించారు. ఈ సందర్భంగా అల్ఫోర్స్ సంస్థల అధినేత డాక్టర్ డాక్టర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యాసంస్థల ఆరంభం నాటినుండి అన్ని రంగాలలో ఆల్ఫోర్స్ అగ్రగామి గా నిలిచినదని మరియు కార్పోరేట్ విద్యాసంస్థలకు దీటుగా అత్యుత్తమ విద్యను అందిస్తుందని చెప్పారు. ప్రతిఒక్కరం విద్యపట్ల ఆసక్తిని ప్రదర్శించాలని అందులో విజయం సాధించడానికైయ సరైన ప్రణాళికలను రూపొందించి విజయాలను సాధించి ఆదర్శంగా ఉండాలని కోరారు. ఈ సంవత్సరం గణనీయ సంఖ్యలో ప్రతిష్టాత్మక ఎమ్స్., ఐ.ఐ.యంలో, ఐ.ఐ.టిలో, యన్.ఐ.టిలో ఖ్యాతి ఘడించిన మెడికల్ కళాశాలల్లో సీట్లు పొందడం కరీంనగర్ జిల్లాకే గర్వకారణమని చెప్పారు.

గత 38 సంవత్సరాలుగా కరీంనగర్ వాసులకు విశేషంగా సేవలను అందించి నేడు ప్రపంచ ప్రమాణాలకు దీటుగా అత్యుత్తమ బోధన సిబ్బందితో నేడు ఆల్ఫోర్స్ ప్రత్యేకత సంపాదించుకున్నదని గుర్తు చేస్తూ విద్యాభివృద్ధికై మరియు నిరుద్యోగ సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేకంగా సమాజంలో వెలువడుతున్న మార్పులకు అనుకూలంగా విద్యను అందిస్తున్నందుకు నేడు హైద్రాబాద్లోని ప్రముఖ స్వచ్ఛంద సంస్థ అయిన తెలంగాణ ఇన్స్పిరేషన్ టెక్నాలజీ అసోసియేషన్ వారు హైద్రాబాద్ లోని తెలంగాణ హబ్ లో నిర్వహించినటువంటి సన్మాన కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకుల చేతులమీదుగా ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డు విభాగంలో బెస్ అడ్మినిస్ట్రేటర్ ఆఫ్ ది ఇయర్ 2022 అవార్డు పొందడం జరిగినదని తెలుపుతూ అల్ఫోర్స్ విద్యాసంస్థలకు అత్యుత్తమ పురస్కారం. రావడం చాలా సంతోషకరమని చెప్పారు.

అవార్డు రావడం పట్ల తెలంగాణ మరియు మహారాష్ట్రలోని పలు విద్యాసంస్థల యాజమాన్యాలు, విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, శ్రేయోభిలాషులు మరియు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సాధించాలని అభిలాషించారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పువ్వాడ

ఖమ్మం, నవంబర్ 26: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోకి 46వ డివిజన్ లో రూ. 45 లక్షలతో నిర్మించనున్న సీసీ డ్రైన్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

కార్యక్రమంలో పాల్గొన్న మేయర్ నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా, సుడా చైర్మన్ విజయ్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీ ప్రసన్న, నగర పార్టీ అధ్యక్షులు నాగరాజు, ఆర్జేసి కృష్ణ, కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

హాకీ టెస్ట్ సిరీస్ తొలి మ్యాచ్‌లో భారత్ ఓటమి.. ఆకాశ్‌దీప్ సింగ్ హ్యాట్రిక్ వృథా

హైదరాబాద్, నవంబర్ 26: ఆస్ట్రేలియాతో జరుగుతున్న హాకీ టెస్ట్ సిరీస్‌ను భారత్ ఓటమితో ఆరంభించింది. అడిలైడ్‌లో శనివారం హోరాహోరిగా జరిగిన తొలి మ్యాచ్‌లో భారత్ 4-5 గోల్స్‌తో ఆస్ట్రేలియా చేతిలో ఓడిపోయింది. ఈ మ్యాచ్‌లో ఇండియా ఫ్లార్వర్డ్ ప్లేయర్ ఆకాశ్‌దీప్ సింగ్ హ్యాట్రిక్ గోల్స్ సాధించాడు. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ ఒక గోల్ కొట్టాడు. అయితే, ఆస్ట్రేలియా ఆటగాడు బ్లేక్ గ్రోవర్స్ 60వ నిమిషంలో పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలిచాడు. దాంతో, ఆస్ట్రేలియా 5-4 గోల్స్‌తో విజేతగా నిలిచింది.

ఆకాశ్‌దీప్ మ్యాచ్ ఆరంభమైన 9వ నిమిషంలో తొలి గోల్ కొట్టాడు. ఆ తర్వాత 26వ, 58వ నిమిషంలో మరో రెండు గోల్స్ కొట్టి హ్యాట్రిక్ సాధించాడు. దాంతో ఇరుజట్ల స్కోర్ 4-4తో సమం అయింది. దాంతో మ్యాచ్ డ్రాగా ముగుస్తుంది అనిపించింది. కానీ, 60వ నిమిషంలో లభించిన పెనాల్టీ కార్నర్‌ను ఆస్ట్రేలియా సద్వినియోగం చేసుకుంది. దాంతో, ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఆస్ట్రేలియా 1-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. భారత, ఆస్ట్రేలియా జట్లు ఈ ఏడాది బర్మింగ్‌హామ్‌లో జరిగిన కామన్‌వెల్త్ ఫైనల్ తర్వాత మళ్లీ తలపడడం ఇదే మొదటిసారి. ఫైనల్లో ఆస్ట్రేలియా 7-0తో భారత్‌ను చిత్తు చేసింది.

మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియామకమైన పల్లపు లక్ష్మణ్ కు సన్మానం

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 26: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గాఎన్నిక కాబడిన పల్లపు లక్ష్మణ్ కు శనివారం సిరిగిరి చందు యువసేన, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు బొల్లం దేవరాజు, వడ్డెర సంఘం నాయకులు దండగల తిరుపతి శాలువా పూలమాల స్వీట్ తో ఘనంగా సన్మానించారు.తనను నియమించిన ఎమ్మెల్యే రమేష్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు తనను సన్మానించిన మిత్రులకుధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాకేష్,రాజు, మధు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పౌరుడు భారత రాజ్యాంగంపై అవగాహన కలిగి ఉండాలి- ప్రిన్సిపాల్ డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 26: (నేటినిజం ప్రతినిధి): ప్రతి పౌరుడు భారత రాజ్యాంగం పై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం నాడు కళాశాల రాజనీతి శాస్త్ర విభాగం, చరిత్ర, ఐక్యూఏసీ, మరియు ఎన్ఎస్ఎస్ యూనిట్స్ సంయుక్త ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహానీయుల త్యాగాల ఫలితంగా భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి కృషి ఫలితంగా ప్రపంచంలోనే సర్వోత్తమ రాజ్యాంగం భారతదేశానికి రూపుదిద్దుకుందని ఆయన గుర్తు చేశారు. ప్రతి పౌరుడు భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, విధులు, ఆదేశిక సూత్రాలు తదితర అంశాలపై తప్పనిసరి అవగాహన పెంచుకోవాలని ఆయన సూచించారు.

రాజనీతి శాస్త్ర విభాగం అధ్యాపకురాలు మరియు ఎన్ఎస్ఎస్ అధికారిణి డాక్టర్ రమాదేవి మాట్లాడుతూ భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26న ఆమోదం పొందిందని, ప్రతి సంవత్సరం నవంబర్ 26న భారత రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు.

చరిత్ర విభాగం అధ్యాపకుడు డాక్టర్ ప్రభాకర్ భారత రాజ్యాంగ రూపకల్పన తదితరా అంశాలపై విద్యార్థులకు కూలంకషంగా వివరించారు.

తదనంతరం కళాశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థుల చేత ప్రిన్సిపాల్ భారత రాజ్యాంగ ప్రతిజ్ఞను చెయించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యూఏసి సమన్వయకర్త డాక్టర్ వి. వెంకటేశ్వర్లు, అకాడమిక్ సమన్వయకర్త మధు రాజేష్, ఆధ్యాపకులు డాక్టర్ ఆఫ్సారి ఉస్మాని, డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ ఎన్ శ్రీనివాసులు, కే రాజేష్, నారాయణ, కరుణ, మధుబాబు, దీపిక్, అర్జున్, రమేష్ బాబు, ఫకీర్ బాబా మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

మన ఊరు మన బడి ఎంపికైన పాఠశాల పనులు త్వరగా పూర్తి చేయాలి-జెడ్పి చైర్మన్ న్యా ల కొండ అరుణ రాఘవరెడ్డి

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 26: (నేటినిజం ప్రతినిధి): మన ఊరు మనబడి లో భాగంగా ఎంపికైన పాఠశాల పనులు త్వరగా పూర్తి చేయాలని న్యా ల కొండ అరుణ రాఘవ రెడ్డి అన్నారు.శనివారం

వేములవాడ అర్బన్ మండల పరిషత్ అధ్యక్షురాలు బూర వజ్రమ్మ బాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల పరిషత్ సర్వ సభ్య సమావేశనీలో ముఖ్య అతిథిగా జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో చైర్ పర్సన్ మాట్లాడుతూ మన ఊరు మన బడి లో భాగంగా ఎంపికైన పాఠశాలలో పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు సరిపడా ఉపాధ్యాయులను సర్దుబాటు చేయలన్నారు. నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు అందించాలన్నారు. గ్రామాలలో వంద శాతం ఉపాధి హామీ పనులను కల్పించాలన్నారు. ఆర్డఆర్ కాలనీ గ్రామాల సరిహద్దులను త్వరగా గుర్తించి గ్రామాల హద్దులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ పైప్ లైన్ లను లీకేజీ లేకుండా చూడలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో రకాల అభివృద్ధి కార్యక్రమాలను చేయడం జరుగుంతందని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ పరిపాలన దార్శనికతతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారు. నిర్మాణంలో ఉన్న పనులను, త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. గర్భిణీలకు, బాలింతలకు సరైన పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.హరిత హారంలో భాగంగా నాటిన మొక్కలను సంరక్షించాలన్నారు. ఎమ్మెల్యే రమేష్ బాబు మన నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారు. సర్పంచులు, ఎంపిటిసిలు చైర్ పర్సన్ దృష్టికి పలు విషయాలు తీసుకురాగా ఎమ్మెల్యే రమేష్ బాబు దృష్టికి తీసుకెళ్ళి వాటిని త్వరగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మ్యాకల రవి గారు, ఎంపిడిఓ శ్రీధర్, ఎమ్మార్వో రాజిరెడ్డి, అన్ని గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.



Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.